1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు


ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 24 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 24 january 2025 PAGES : 8 PRICE : 5/-

## రెండు రాష్ట్రాల మధ్య
# మళ్లీ జగడం

- తెలుగు రాష్ట్రాల మధ్య నీళ్ల పంచాయతీపై సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం
- తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం పెద్దన్న పాత్రను పోషిస్తోంది
- కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 13న విచారణ జరగనుంది.
- 2023 అక్టోబర్ 23వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.





## రాహుల్ గాంధీకి అస్వస్థత

- నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్న రాహుల్
- వైద్యుల సూచన మేరకు ప్రచారాన్ని రద్దు చేసుకున్నారన్న ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్
- రేపు ఎన్నికల ర్యాలీలో పాల్గొంటారని వెల్లడి



## ఏసీబీని రంగంలోకి దించండి నిజాలు నిగ్గు తేల్చండి


- అదానీపై చర్యలకు భయపడుతున్నారనేది నిజం
- చంద్రబాబుపై షర్మిల ఫైర్
- అదానీపై చర్యలకు చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాలంట అని షర్మిల ఎద్దేవా
- అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందని వ్యాఖ్య
- తక్షణమే ఏసీబీని రంగంలోకి దించాలని డిమాండ్

**విజయవాడ**

గౌతమ్ అదానీపై చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాలట అని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. సమాచారం ఉంటేనే చర్యలు తీసుకుంటారట అని ఎద్దేవా చేశారు. బాబు గారి మాటలు ఈ దశాబ్దపు అతి పెద్ద జోక్ అని అన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ - మిగతా3లో


# పెట్టుబడులకు ఆహ్వానం!

- దావోస్‌లో బిజీబిజీగా గడిపిన సీఎం చంద్రబాబు అండ్ టీమ్..
- తన అనుభవ సారాన్నంతా ఒడబోసి.. దావోస్ వేదికపై ఏపీ సీఎం చంద్రబాబు ఉనికిని చాటుకుంటున్నారు
- తనేంటో ప్రూవ్ చేసుకుంటూ ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచే ప్రయత్నం చేశారు.
- అంతర్జాతీయ కంపెనీలతోపాటు ప్రవాస భారతీయ పారిశ్రామికవేత్తలతో కూడా సమావేశమవుతున్నారు.
- జన్మభూమి కోసం తోడ్పడాలని ప్రవాసులను కోరారు.



**దావోస్**

ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బృందం పర్యటన విజయవంతంగా ముగిసింది. నాలుగు రోజుల్లో ప్రముఖ సంస్థల అధినేతలు, సీఈవోలు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపింది ఏపీ ప్రభుత్వం. ఆనాటి ఆ జ్ఞాపకాలెంత మధురం అంటూ 30 ఏళ్ల ఫ్లాష్‌బ్యాక్‌లోకెళ్లారు ఏపీ సీఎం చంద్రబాబు. అంతేకాదు.. సడన్‌గా ప్రజంట్ టెన్స్‌లోకొచ్చి.. మై ఏపీ.. మై అమరావతి.. మై విజన్.. అనే స్లోగన్‌తో మెరుపుకలల సాకారం కోసం శ్రమిస్తున్నారు. టోటల్‌గా.. మధురస్మృతులు, బంగరు భవితకు సంబంధించి అమూల్యమైన భరోసాలతో పండగలా సాగింది చంద్రబాబు దావోస్ టూర్. దావోస్ పర్యటనలో వేర్వేరు రంగాలకు - మిగతా3లో



## కుంభమేళాలో 10 కోట్లకు పైగా
# భక్తుల పుణ్యస్నానాలు

- నేడు.. మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడి
- మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల భక్తుల పుణ్యస్నాలు
- కుంభమేళాకు 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా

# ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతం కావాలి

## సింగపూర్ దౌత్యాధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశం



**అమరావతి**

సింగపూర్ దౌత్యాధికారులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురువారం సమావేశమయ్యారు. సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్, కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్ తో ఆయన భేటీ అయ్యారు. మంగళగిరి క్యాంపు కార్యాలయానికి వచ్చిన వారు.. పవన్ కళ్యాణ్ తో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, ప్రజల సహకార, సంయుక్త అభివృద్ధి, అవకాశాలను అన్వేషించే మార్గాలు తదితర అంశాలపై చర్చించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో భేటీ అనంతరం.. సింగపూర్ దౌత్య కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. తమకు ఘనమైన ఆతిథ్యం ఇచ్చినందుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పేర్కొంది.సింగపూర్–ఆంధ్రప్రదేశ్ మధ్య సుదీర్ఘ మైత్రి ఉందని పేర్కొంది. ఏపీ–సింగపూర్ సంబంధాల బలోపేతం దిశగా ఈ భేటీ జరగడం అభినందనీయమని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ తెలిపారు.




## రాజీ లేని నేతాజీ

- అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలి
- దేశాన్ని బలహీనపరిచేందుకు, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా కూడా పిలుస్తారు
- భారతదేశ స్వాతంత్ర్యానికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపుకుంటారు.
- అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి

# కమలం... ఎవరి పరం

- పురందేశ్వరి స్థానంలో మరొకరికి అవకాశం కల్పిస్తారని ప్రచారం
- బీజేపీ అధ్యక్ష పీఠంపై కన్నేసిన వారిలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి, ప్రస్తుతం ఏపీ క్యాబినెట్‌లో ఉన్న సత్యకుమార్ యాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.
- పీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం సుజనా చౌదరి కొన్ని రోజులుగా ప్రయత్నాలు



**విజయవాడ**

ఏపీ బీజేపీలో జిల్లా అధ్యక్షుల ఎంపిక పూర్తి కావడంతో రాష్ట్ర పార్టీ బాధ్యతలు ఎవరికి దక్కుతాయనే దానిపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. పురందేశ్వరి స్థానంలో మరొకరికి అవకాశం కల్పిస్తారని ప్రచారం జరుగుతున్నా ఆమెను కొనసాగించ అవకాశాలు లేకపోలేదని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.బీజేపీ అధ్యక్ష పీఠంపై కన్నేసిన వారిలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి, ప్రస్తుతం ఏపీ క్యాబినెట్‌లో ఉన్న సత్యకుమార్ యాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం సుజనా చౌదరి కొన్ని రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సుజనా చౌదరి విజయవాడ ఎంపీగా - మిగతా3లో


# పెట్టుబడులకు ఆహ్వానం!

-మొదటిపేజీ తరువాయి

చెందిన దాదాపు 15 వాణిజ్య సంస్థల అధిపతులతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి.

దావోస్ పర్యటనలో స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ట ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. సీఐఐ ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చబోతున్నామన్నారు. సిస్కో, ఎల్జీ కెమ్ , కార్ల్స్‌బెర్గ్ గ్రూప్, ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు, వెల్స్‌పన్ వెల్స్‌పన్ చైర్మన్ బీకే గోయింకాతో పెట్టుబడులపై చంద్రబాబు బృందం చర్చలు జరిపింది. సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు.

అలాగే, మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్



కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తోనూ సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో భేటీ అయ్యారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మీద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు. ఫుడ్, హెూమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో చర్చలు జరిపారు. ఏపీలో రూ. 330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందన్నారు. దావోస్‌లో కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీకి త్వరలోనే గుడ్‌న్యూస్ వస్తుందన్నారు. విశాఖ లాంటి నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని.. అలాగే విజయవాడ, తిరుపతిలోనూ సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వెన్నుదన్నుగా ఉంటూ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఒకేరోజు.. హిటాచీ ఇండియా ఎండీ భరత్ కౌశల్‌తో, %ఔజూ% గ్లోబల్ చైర్మన్ జాన్ డ్రూతో, %ఔజుఖీ% హెల్త్ కేర్ హెడ్ శ్యామ్ బిషన్‌తో, టెమాసెక్ హెూల్డింగ్స్ ఇండియా హెడ్ రవి లాంబాతో వన్‌టువన్ మీటింగ్స్‌లో పాల్గొన్నారు లోకేష్. ఆంధ్రప్రదేశ్‌లోని డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని, విశాఖ, తిరుపతిలో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయాలని కోరారు.

# ఏసీబీని రంగంలోకి దించండి.. నిజాలు నిగ్గు తేల్చండి


-మొదటిపేజీ తరువాయి

ఒప్పందాలపై కోర్టుకి వెళ్ళారు? అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారు? అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారు? తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారు? అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి విరుచుకుపడ్డారు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి గురువారం మీడియాతో మాట్లాడుతూ... "అదానీపై చర్యలకు తీసుకునేందుకు చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాట.. సమాచారం ఉంటే చర్యలు తీసుకుంటారట. బాబు మాటలు ఈ దశాబ్దపు అతి పెద్ద జోక్" అంటూ వ్యాఖ్యలు చేశారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకు వెళ్ళారని ప్రశ్నించారు. అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారని అడిగారు.

అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారని.. తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రతిపక్షంలో ఉండగా అదానీ మీకు శత్రువని.. అధికార పక్షంగా అదే అదానీ మిత్రుడయ్యారని విమర్శించారు. గత ప్రభుత్వం సెకీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. అదానీ పవర్ తో చేసుకున్న అగ్రిమెంట్ వెనుక స్వయంగా మాజీ ముఖ్యమంత్రి రూ.17వందల కోట్లు ముడుపులు తీసుకున్నారని అమెరికన్





దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. అమెరికన్ కోర్టుల్లో అదానీపై కేసులు కూడా పెట్టారని తెలిపారు. ఇంత తతంగం నడుస్తుంటే, అన్ని ఆధారాలు కళ్ళముందు కనిపిస్తుంటే, అదానీ మోసానికి రాష్ట్రమే అడ్డాగా మారితే, మాజీ ముఖ్యమంత్రి నేరుగా అవినీతిలో భాగంగా ఉంటే, కచ్చిత సమాచారం కావాలని చంద్రబాబు గారు అడగటం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నట్లే అంటూ మండిపడ్డారు. అధికారం దగ్గర పెట్టుకుని నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యతను మరిచారన్నారు. కనీసం ఒప్పందాల్లో ఏం జరిగిందో తేల్చడానికి ఏసీబీని కూడా రంగంలోకి దించకపోవడం అదానీని కాపాడుతున్నారు అనే దానికి నిదర్శనమన్నారు. అదానీపై చర్యలకు భయపడుతున్నారు అనేది నిజమన్నారు. ప్రధాని మోదీ డైరెక్షన్‌లో విషయాన్ని పక్కదారి పట్టించారనేది వాస్తవమన్నారు. "అదానీతో మీకు కూడా రహస్య అజెండా లేకపోతే, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు మీకు ముఖ్యం అనుకుంటే, లక్ష కోట్ల రూపాయలు భారం పడే అదానీ విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయండి. అదానీ వ్యవహారంపై ఏసీబీని రంగంలోకి దించండి. నిజానిజాలు ఏంటో నిగ్గు తేల్చండి" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.

# అమరావతి నిర్మాణంపై కూటమి ఫోకస్

**విజయవాడ :** అమరావతి రాజధాని నిర్మాణం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. కేంద్ర ప్రభుత్వం సైతం ప్రత్యేకంగా దృష్టి సారించింది. నిధుల విడుదలకు ముందుకు వచ్చింది. బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు తోపాటు ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా ఈ నిధులు అందించేందుకు నిర్ణయించింది. తొలి విడతగా మూడు వేల కోట్లు విడుదలకు ప్రపంచ బ్యాంకు అంగీకరిస్తూ లేఖ రాసింది. మరి కొద్ది రోజుల్లో పనుల ప్రారంభానికి అన్ని రకాల కసరత్తు చేస్తోంది కూటమి ప్రభుత్వం. సరిగ్గా ఇటువంటి సమయంలోనే హడ్కో ఇవాళ అమరావతి రాజధాని నిర్మాణానికి రుణం మంజూరు విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ( హడ్కో) ఈరోజు ముంబైలో సమావేశం అయింది. సంబంధిత బోర్డు సమావేశంలో అమరావతికి 11 వేల కోట్ల రూపాయల రుణం మంజూరు చేయాలని డిసైడ్ అయ్యింది. సంప్రదింపులు తర్వాత హడ్కో రుణం ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి నారాయణ ప్రకటించారు.

అమరావతి రాజధాని నిర్మాణం ఎక్కడ నిలిచిపోయిందో.. అక్కడి నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంకోవైపు భారీగా నిధులు సమకూరుతున్నాయి. ప్రపంచ బ్యాంకుతో పాటు ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ కేంద్ర ప్రభుత్వ గ్యారంటీతో 15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించాయి. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధులు స్థానికంగా ఉన్న పరిస్థితులను అధ్యయనం చేశాయి. రుణం ఇచ్చేందుకు అంగీకారం తెలిపాయి. ప్రపంచ బ్యాంకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. మిగతా ఆర్థిక సంస్థలు సైతం సాయం ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి.గత అనుభవాల దృష్ట్యా.. వీలైనంత త్వరగా అమరావతి రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం రోడ్డు, రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేసింది. అమరావతి తో అనుసంధానిస్తూ కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒకవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులతో పాటు.. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను సైతం పూర్తి చేయాలని నిర్ణయించింది. ఏకకాలంలో పనులు పూర్తి



చేయడం ద్వారా వీలైనంత త్వరగా అమరావతి రాజధాని ఏపీ ప్రజలకు అందుబాటులోకి రానుంది.ప్రైవేటు సంస్థలు సైతం అమరావతిలోప్రైవేటు సంస్థల ఏర్పాటు సైతం చురుగ్గా చేపట్టాలని ప్రభుత్వం సంకల్పంతో ఉంది. గతంలో చాలా సంస్థలు తమ కార్యకలాపాలను మొదలు పెట్టేందుకు సిద్ధపడ్డాయి. కానీ అప్పట్లో వైసీపీ సర్కార్ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేయడంతో వెనక్కి తగ్గాయి. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని నిర్మాణ పనులకు అడుగులు పడుతున్నాయి. దీంతో సదరు సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధపడుతున్నాయి. మొత్తానికైతే అమరావతి రాజధానికి ఒక మహర్దశ వచ్చినట్లే.

అమరావతి మినహా.. రిజిస్ట్రేషన్లు పెంపు

ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది.ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన విషయం తెలిసిందే. గ్రోత్ సెంటర్ల ఆధారంగా 0–20 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై చర్చ జరుగుతుంది. జనవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయనే ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై రెవెన్యూ మంత్రి అనగాని స్పష్టత ఇస్తూ..ఫిబ్రవరి నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమలవుతాయని చెప్పారు. అమరావతి ప్రాంతంలో భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై మినహాయింపు ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ బుక్ విలువ మధ్య ఎక్కువ తేడా ఉందని ప్రభుత్వం గుర్తించింది. రిజిస్ట్రేషన్ బుక్ విలువ పెంచి రిజిస్ట్రేషన్ రేట్లు నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని సమాచారం. వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్, ఇతర అవసరాల కోసం అభివృద్ధి చేసేందుకు నిబంధనలు సులభతరం చేయనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపుపై త్వరలో సీఎం చంద్రబాబు స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అధికారుల కసరత్తు పూర్తికాకపోతే ఛార్జీల పెంపు మరికొన్ని రోజులు ఆలస్యం అయ్యే ఛాన్స్ ఉంది. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో భూమి విలువ కంటే రిజిస్ట్రేషన్ విలువలో వ్యత్యాసాలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని సరిచేయాలని నిర్ణయించింది. ఇందులో మార్పుల కారణంగా భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరిగే చోట సగటున 0 శాతం నుంచి 20 శాతం వరకు పెంపుదల ఉంటుంది. పలు ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గే అవకాశం కూడా ఉంది.

## ఏసీబీని రంగంలోకి దించండి..
## నిజాలు నిగ్గు తేల్చండి

-మొదటిపేజీ తరువాయి

ఒప్పందాలపై కోర్టుకి వెళ్ళారు? అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారు? అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారు? తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారు? అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి విరుచుకుపడ్డారు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి గురువారం మీడియాతో మాట్లాడుతూ... "అదానీపై చర్యలకు తీసుకునేందుకు చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాట.. సమాచారం ఉంటే చర్యలు తీసుకుంటారట. బాబు మాటలు ఈ దశాబ్దపు అతి పెద్ద జోక్" అంటూ వ్యాఖ్యలు చేశారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకు వెళ్ళారని ప్రశ్నించారు. అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారని అడిగారు.

అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారని.. తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రతిపక్షంలో ఉండగా అదానీ మీకు శత్రువని.. అధికార పక్షంగా అదే అదానీ మిత్రుడయ్యారని విమర్శించారు. గత ప్రభుత్వం సెకీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. అదానీ పవర్ తో చేసుకున్న అగ్రిమెంట్ వెనుక స్వయంగా మాజీ ముఖ్యమంత్రి రూ.17వందల కోట్లు ముడుపులు తీసుకున్నారని అమెరికన్ దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. అమెరికన్ కోర్టుల్లో అదానీపై కేసులు కూడా పెట్టారని తెలిపారు. ఇంత తతంగం నడుస్తుంటే, అన్ని ఆధారాలు కళ్ళముందు కనిపిస్తుంటే, అదానీ మోసానికి రాష్ట్రమే అడ్డాగా మారితే, మాజీ ముఖ్యమంత్రి నేరుగా అవినీతిలో భాగంగా ఉంటే, కచ్చిత సమాచారం కావాలని చంద్రబాబు గారు అడగటం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నట్లే అంటూ మండిపడ్డారు. అధికారం దగ్గర పెట్టుకుని నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యతను మరిచారన్నారు. కనీసం ఒప్పందాల్లో ఏం జరిగిందో తేల్చడానికి ఏసీబీని కూడా రంగంలోకి దించకపోవడం అదానీని కాపాడుతున్నారు అనే దానికి నిదర్శనమన్నారు. అదానీపై చర్యలకు భయపడుతున్నారు అనేది నిజమన్నారు. ప్రధాని మోదీ డైరెక్షన్‌లో విషయాన్ని పక్కదారి పట్టించారనేది వాస్తవమన్నారు. "అదానీతో మీకు కూడా రహస్య అజెండా లేకపోతే, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు మీకు ముఖ్యం అనుకుంటే, లక్ష కోట్ల రూపాయలు భారం పడే అదానీ విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయండి. అదానీ వ్యవహారంపై ఏసీబీని రంగంలోకి దించండి. నిజానిజాలు ఏంటో నిగ్గు తేల్చండి" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.

## కమలం... ఎవరి పరం...

-మొదటిపేజీ తరువాయి

పోటీ చేయాలని భావించినా ఆయన చివరకు పశ్చిమ ఎమ్మెల్యే టిక్కెట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మంత్రి వర్గంలో కూడా చోటు దక్కలేదు. బీజేపీ తరపున సత్య కుమార్ యాదవ్‌కు క్యాబినెట్‌లో చోటు దక్కింది.ఏపీలో సొంతంగా ఎదిగేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ గత పదేళ్లుగా రకరకాల ప్రయోగాలు చేసింది. తొలుత కాపు సామాజిక వర్గాన్ని దరి చేర్చుకుంటే బీజేపీకి రాజకీయంగా కలిసి వస్తుందని ఆ పార్టీ భావించింది. అందులో భాగంగా సోము వీర్రాజు, కన్నా లక్ష్మీనారాయణలకు అధ్యక్ష బాధ్యతలు దక్కాయి. సామాజిక సమీకరణల్లో బీజేపీ ప్లాన్ పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో చివరకు పురందేశ్వరికి అధ్యక్ష బాధ్యతలు దక్కాయి.పురందేశ్వరి సారథ్యంలోనే సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. గత ఎన్నికల్లో టీడీపీతో బీజేపీ జట్టు కట్టడంలో పురందేశ్వరి ప్రయత్నాలు కొంత మేరకు ఉన్నాయి. ఆ తర్వాత టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి ఎన్నికల్లో పోటి చేయడం, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలు ఘన విజయం సాధించడం తెలిసిందే. పురంధేశ్వరి తర్వాత ఆ పార్టీ అధ్యక్ష పగ్గాలు ఎవరికి దక్కుతాయనే చర్చ కొంత కాలంగా బీజేపీలో సాగుతోంది. ఈ క్రమంలో రెండ్రోజుల క్రితం అన్ని జిల్లాల్లో అధ్యక్ష ఎన్నికలు కొలిక్కి రావడంతో రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఎవరికి దక్కుతాయనే చర్చ మొదలైంది.ప్రస్తుతం పార్టీ అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరి 2023 జూలైలో ఈ బాధ్యతలు చేపట్టారు. నెలాఖరులోగా కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. నెలాఖరులోగా ఏపీ కొత్త అధ్యక్షుడిని నియమిస్తారని ఆ పార్టీలో ప్రచారం జరుగుతోంది. పురంధేశ్వరిని కొనసాగిస్తారనే వాదనలు కూడా ఉన్నాయి. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, మంత్రి సత్యకుమార్ యాదవ్, డాక్టర్ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌తో పాటు రేసులో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పేరు కూడాఉంది.ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో నిమగ్నమైన ఉన్న ఆ పార్టీ అగ్రనేతలు కొత్త అధ్యక్షుడి నియామకంపై అభిప్రాయాలు తెలపాలని రాష్ట్ర పార్టీ నేతలకు సూచించినట్టు చెబుతున్నారు. ఈ క్రమంలో ఎవరికి వారు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. సోము వీర్రాజు వంటి నేతలు కూడా ఢిల్లీలో తన ప్రయత్నాల్లో ఉన్నారు. ఏపీలో సొంతంగా ఎదగాలని కొన్నేళ్లుగా ప్రయత్నిస్తోన్న బీజేపీ ఈసారి ఎవరికి ఛాన్స్ ఇస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## జీవీఎల్ గాయాబ్....

**గుంటూరు :** జీవీఎల్ నరసింహారావు.. ఐదేళ్ల క్రితం వరకు ఆయనెవరో తెలియదు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభ నామినేట్ అయి విశాఖలో తిష్టవేసి రాజకీయాలు చేస్తూ ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి వచ్చేశారు. ప్రెస్‌మీట్లు పెట్టి స్టేట్‌మెంట్లు ఇస్తూ తెగ హడావుడి చేసేవారు. ఇప్పుడు ఆయన రాజ్యసభ పదవీ కాలం ముగిసింది. మాజీ ఎంపీ అయిపోయారు జీవీఎల్.దాంతో ఒక్కసారిగా ఆయన సైలెంట్ అయిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పత్తా లేకుండా పోయారు జీవీఎల్. బీజేపీ కార్యక్రమాల్లో గానీ, ఇటు కూటమి యాక్టివిటీలో కానీ కనిపించడం లేదు. చివరకు ప్రధాని మోదీ విశాఖ పర్యటనకు వచ్చినా ఆయనకు పెద్దగా ప్రాధాన్యత లేకుండా పోయింది. వైసీపీ హయాంలో మోదీ విశాఖకు వస్తే జీవీఎల్ తెగ హడావుడి చేసేవారు. ప్రధాని ప్రసంగాన్ని కూడా ఆయనే తెలుగులోకి అనువాదం చేశారు. ఇటీవల మోదీ విశాఖ టూర్‌కు వస్తే జీవీఎల్ కానరాకపోగా, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రధాని స్పీచ్‌ను తెలుగులోకి అనువదించారు.పండుగ సందర్భంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించి విశాఖ ప్రజలను జీవీఎల్ ఆహ్వానించారు. ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్ లో సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలు ఏర్పాటు చేసి మళ్లీ తెరమీదకు వచ్చే ప్రయత్నం స్టార్ట్ చేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఉన్నప్పుడు కూడా ఎన్నికలకు ముందు జీవీఎల్ ఇదే వేదికగా సంక్రాంతి సంబరాలతో హడావుడి చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల నుంచి చందాలు తెచ్చి పండుగ పేరుతో ఆర్భాటం చేశారటన్న టాక్ కూడా ఉంది.ఎన్నికల ముందు కనుమరుగైన జీవీఎల్ మళ్లీ సంక్రాంతి సంబరాలతో ప్రత్యక్షం కావడం టాపిక్ మారింది. దాదాపుగా ఏడాది తర్వాత విశాఖలో సంక్రాంతి సెలబ్రేషన్స్‌తో ఆయన రీఎంట్రీ ఇవ్వడం వెనుక కారణమేంటన్న దానిపై ఆరా తీస్తున్నాయి రాజకీయ వర్గాలు. ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేకుండా సంబరాలు ఎందుకు నిర్వహిస్తారన్న చర్చ జరుగుతోంది.అయితే ఇందుకు బలమైన కారణమే ఉందట. ఎన్నికలకు ముందు ప్రజల్ని ఆకర్షించేందుకు వేడుకలు చేసి, ఇప్పుడు చేయకపోతే రాజకీయ అవకాశవాది అనే ముద్ర పడే ప్రమాదం ఉందని భావించి ఈ సారి కూడా వేడుకలు చేసి ఉంటారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉనికి చాటుకోవడం కోసం ఇలాంటి ట్రిక్స్ చేయడం షరా మామూలేనని బీజేపీ వర్గాలు కూడా లైట్ తీసుకుంటున్నాయట.యూపీ కోటాలో రాజ్యసభకు నామినేట్ అయిన జీవీఎల్ నరసింహారావు..ఆ తర్వాత విశాఖలో నివాసం ఏర్పాటు చేసుకుని, ఆఫీసు పెట్టి యాక్టివిటీ నడిపించారు. గత ఎన్నికల్లో బీజేపీ తరుపున విశాఖ ఎంపీగా పోటీ చేయాలని ఉవ్విళ్లూరారట. టీడీపీ, జనసేన జతకట్టినా విశాఖ ఎంపీ టికెట్ తనకే వస్తుందంటూ గ్రౌండ్ వర్క్ కూడా చేశారు.కుల సంఘాల నేతలతో సమావేశాలు పెట్టి, బీసీ కోటా కోసం వారిని ఢిల్లీకి తీసుకువెళ్లడంతో పాటు, రైల్వే సంబంధిత ఇష్యూస్‌పై అధికారులతో సంప్రదింపులు, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం, కేంద్రం నుంచి నిధులు తెస్తానంటూ హడావుడి చేశారు. కూటమిలో టీడీపీ నుంచి విశాఖ ఎంపీ అభ్యర్థిగా భరత్ పేరు ఖరారైనా సరే టికెట్ తనకే వస్తుందంటూ విశాఖలో స్వాగత ర్యాలీలు కూడా చేయించుకున్నారు. కానీ చివరకు జీవీఎల్‌కు ఆశాభంగం తప్పలేదు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ప్రధాని మోడీని కలిసే చాన్స్ కొట్టిన పీవీఆర్ బాలికల పాఠశాల విద్యార్థిని ఎన్ జ్యోతి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 23)

పరీక్షల విధి విధానాలు- సంస్కరణలు అనే అంశంపై దేశ వ్యాప్తంగా అభిప్రాయ సేకరణ కోసం నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులలో నలుగురు విద్యార్థులకి నేరుగా దేశ ప్రధాని నరేంద్రమోడీ ని కలిసే అవకాశం దక్కింది. వారిలో ఒంగోలులోని పివిఆర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న (తరువాయి 4లో...)

# ప్రజా సేవకుడు కందులా మజాకా...!

మాటిస్తే ఎంత కష్టమైనా నెరవేర్చాల్సిందే
పాతికేళ్లుగా పార్టీకి వీర విధేయునిగా పేరు
నారా లోకేష్‌తో అత్యంత సాన్నిహిత్యం
చంద్రబాబు దృష్టిలో పట్టు వదలని విక్రమార్కుడే
మార్కాపురంలో లోకేష్ జన్మదిన వేడుకలు జిల్లాలోనే హైలెట్







(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జనవరి 23)

అవును కందుల అంటే ఒక వ్యక్తి కాదు ఒక శక్తి. ఆయన దగ్గర హంగు ఆర్భాటాలు అసలే ఉండవు. సాదాసీదాగా అందరితో కలిసిపోతారు. ఏదైనా పని పెట్టుకుంటే మాత్రం అది నెరవేర్చే వరకు విశ్రమించడు. అందుకే కందుల అంటే మజాకా కాదు. మాటిస్తే ఎంత కష్టమైనా నెరవేర్చే గుణం ఆయనది. టిడిపిలో పాతికేళ్లుగా పార్టీ మారని వీర విధేయునిగా కందులకు సముచిత స్థానం ఉంది. రోడ్డు ప్రమాదానికి గురై నడవలేని నిస్సహాయ స్థితిలో ఉన్నప్పటికీ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం నియోజకవర్గానికి వచ్చినప్పుడు మూడు చక్రాల బండితోనూ లోకేష్ అడుగులో అడుగు వేస్తూ ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసి నారా లోకేష్‌తో అత్యంత సాన్నిహిత్యం పెంచుకున్నారు. ఇక చంద్రబాబు దృష్టిలో కందుల నారాయణరెడ్డి అప్పుడు..ఇప్పుడూ..ఇంకెప్పుడైనా పట్టు వదలని విక్రమార్కునిగా గుర్తింపు పొందారు. ఇలా అధిష్టానం దృష్టిలో సముచిత స్థానం పొందిన కందుల నారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను కూడా మార్కాపురం పట్టణంలోని బొగ్గవరపు కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేసి అందరికి పంచి పెట్టారు. కార్యకర్తల్లో ఉత్తేజం నింపారు.

### మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సంధర్భంగా మార్కాపురం పట్టణంలోని బగ్గవరపు కళ్యాణ మండపంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో ఎక్కడా నిర్వహించని విధంగా ఆ కార్యక్రమాన్ని భారీగా విజయవంతం చేశారు. స్వచ్చందంగా కార్యకర్తలు, నాయకులు, ప్రజలు రక్తదాన శిబిరంలో పాల్గొని 302 మంది రక్తదానం చేశారు. గతేడాది పొదిలి నగర పంచాయితీ పరిధిలోని కాటూరివారిపాలెంలో 200 మంది చేత రక్తదానం చేయించిన కందుల నారాయణరెడ్డి ఈసారి హ్యాట్రిక్ చేసి 302 మంది చేత రక్తదానం చేయించి జిల్లాలోనే సంచలన ఎమ్మెల్యేగా సముచిత స్థానం సంపాదించారు.



### నారా లోకేష్ నిండు నూరేళ్లు జీవించాలి

టిడిపి జాతీయ ప్రధధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిండు నూరేళ్లు జీవించాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దేవుడిని ప్రార్ధించారు. యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య భూమిక పోషించారని చెప్పారు. దేశంలోనే ఏ పార్టీ చేయని విధంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రూ.20 కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు ఆపద సమయంలో అండగా ఉంటున్నారని తెలిపారు. ప్రతి రోజూ రాజధానిలో కొంత సమయాన్ని కేటాయించి బాధితుల సమస్యలు స్వయంగా వింటూ వారి సమస్యల పరిష్కారానికి అధికారులను పురమాయించి ఎప్పటికప్పుడు కృషి చేస్తున్న వ్యక్తిగా కొనియాడారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చే వ్యక్తిగా లోకేష్ చేస్తున్న కృషి మరువరానిదన్నారు. కార్యకర్తలు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మా పెద్దాయన చంద్రబాబు నాయుడు ఆశీస్సులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ లోకేష్ బాబుకి ఉంటాయని తెలిపారు. ఈ త్రిమూర్తులు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కష్టపడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దావోస్ పర్యటనతో రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం రాబోతుందని చెప్పారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో మేలు కలుగనుందని వివరించారు. పిలుపునిచ్చిన 24 గంటల్లోనే మెగా రక్తదాన శిబిరం ఇంత భారీగా నిర్వహించిన కార్యకర్తలకు నాయకులకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, మాజీ ఏఎంసి ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి, మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం టౌన్, మార్కాపురం రూరల్, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి రూ.4 వేల కోట్లు కేటాయించాలి

సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు
పాలకుల నిర్లక్ష్యంతో దారిధ్యాన్ని అనుభవిస్తున్న పశ్చిమ ప్రకాశం వాసులు
మామ ఎన్టీఆర్ అంకురార్పణ చేస్తే అల్లుడు చంద్రబాబు శంకుస్థాపన చేశాడు
తండ్రి వైయస్ ఆర్ భూమి పూజ చేస్తే కుమారుడు జగన్ గాలికి వదిలేసాడు
తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాన్ని ఇచ్చే వెలిగొండ ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యం విడనాడాలి
వెలిగొండ సాధన కోసం పార్టీలకతీతంగా ఐక్యంగా ప్రజా ఉద్యమాలు చేపట్టాలి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 23)

కనిగిరి పట్టణంలోని క్లబ్ రోడ్లో గురువారం వెలుగొండ జలాల సాధన సదస్సు సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసికేశవరావు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యంత వెనుకబడిన జిల్లా ప్రకాశం జిల్లా అని అటువంటి షాడో జోన్ ప్రాంత అభివృద్ధికి పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం కనిగిరి అని అన్నారు. హైదరాబాదు, విశాఖపట్నం తో పోల్చుకుంటే 100 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కు వెళ్లిందని దీనికి కారణం నిర్లక్ష్యమేనన్నారు. నవ్వితే ముత్యాలు కనిపించాల్సింది గార పట్టిన పళ్ళు కనిపిస్తున్నాయని దీంతో ఆనందం కాస్త ఆవిరి అవుతుందన్నారు. అటువంటి దారిద్యాన్ని అనుభవిస్తున్న ప్రజలను చూసి జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు సిగ్గుపడాలని అన్నారు. ప్రకాశం వెనుకబాటుతనం పోగొట్టేందుకు వెలుగొండ ప్రాజెక్ట్ ఒక్కటే మార్గమని కామ్రేడ్ పూల సుబ్బయ్య పోరాటం చేశారని అందుకే ఆ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుకు 35 సంవత్సరాల క్రితం మామ ఎన్టీఆర్ అంకురార్పణ చేస్తే అల్లుడు చంద్రబాబు శంకుస్థాపనతో సరిపెట్టారన్నారు. వైయస్ భూమి పూజ చేయగా జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యంగా పట్టించుకోకుండా వదిలేశారన్నారు. 35 ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఈ ప్రాంత ప్రజలు మంచినీళ్లు చూడకుండానే చనిపోయే దుర్గతిని పాలకులు పట్టించారన్నారు. విశాఖలో రిషి కొండపై జగన్మోహన్ రెడ్డి 500 కోట్లతో ఇల్లు కట్టుకున్నాడని అదే నిధులు వెలిగొండ ప్రాజెక్టు ఒక సొరంగం పూర్తి అయ్యేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం వేలకోట్లు ఖర్చు చేసేందుకు జగన్ చంద్రబాబు ఆరాటపడుతున్నారని అసలు నీటి వసతులేని వెలిగొండ పై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. ఎనిమిది వేల కోట్లు వెలిగొండ కోసం ఖర్చు చేసిన ప్రజలకు నీళ్లు ఇవ్వలేని దుస్థితి పాలకుల వల్ల కలిగిందని ప్రజల సొమ్మును వృధా చేశారని అందుకు వారు బాధ్యత వహించాలన్నారు . తక్షణమే బడ్జెట్లో 2000 కోట్లు మొదటి దశలో మరో రెండు వేల కోట్లు రెండవ దశలో కేటాయించకపోతే ఈ ప్రాంత ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. తక్షణమే నిధులు కేటాయించి ప్రజల రుణం తీర్చుకోవాలని జగన్ చేసిన పాపాన్ని చంద్రబాబు తీర్చాల్సిందేనని అన్నారు. 50 వేల కోట్లు ఖర్చు చేసి పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తే 7 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని అదే వెలుగొండ ప్రాజెక్టుకు పదివేల కోట్లు ఖర్చు చేస్తే మూడున్నర లక్షల ఎకరాలకు నీరు అందించవచ్చని ఎక్కువ ప్రయోజనం జరుగుతుందని చంద్రబాబు గ్రహించాలన్నారు. కృష్ణా జలాలను కుప్పంకు చంద్రబాబు, ఇడుపులపాయకి జగన్ తీసుకువెళ్లేందుకు ప్రోత్సాహం చూపిస్తూ తాము (తరువాయి 4లో...)

# ఆక్రమించిన భూమిని దున్నించిన తహాశీల్దార్

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చర్యలు
తహసీల్దార్ జనార్ధన్ హెచ్చరిక

షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, మార్చి 23)

ప్రభుత్వ భూమిని ఆక్రమించి కబ్జాలో ఉంచుకున్న భూమిని ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటామని హెచ్చరికగా జరుగుమల్లి తహసీల్దార్ చర్యలు ఉన్నాయి.కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం చింతలపాలెంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వ భూముల (తరువాయి 4లో...)



# డిప్యూటీ సీఎంతో మాజీ మంత్రి బాలినేని సుదీర్ఘంగా భేటి

పార్టీ బలోపేతంకు కృషి చేస్తా
ఫిబ్రవరి 5న జిల్లా పర్యటనకు రావాలని ఆహ్వానం
పవన్ సమక్షంలో జనసేనలో చేరనున్న వైసీపీ నేతలు, కార్పొరేటర్లు
మాజీ మంత్రి బాలినేని



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)

ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని (తరువాయి 4లో...)

# ప్రజా సేవకుడు కందులా మజాకా...!






# ప్రధాని మోడీని కలిసే ఛాన్స్ కొట్టిన పీవీఆర్ బాలికల పాఠశాల విద్యార్థిని ఎన్ జ్యోతి

ఎన్.జ్యోతి ఒకరు కావడం విశేషం. జ్యోతికి ఢిల్లీలో ఈ నెల 26న జరుగునున్న రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. వేడుకల అనంతరం దేశ వ్యాప్తంగా ఎంపిక చేయబడిన విద్యార్థులను ప్రధాని నరేంద్ర మోడీ కలిసి ముచ్చటిస్తారని పేర్కొన్నారు. ఇలాంటి అరుదైన అవకాశం తమ స్కూల్ విద్యార్థిని పొందడం తమకు గర్వంగా ఉందని స్కూల్ ప్రధానోపాధ్యాయిని లక్ష్మి ప్రసన్న , మిగిలిన ఉపాధ్యాయులు అంటూ జ్యోతిని అభినందించారు.

# వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి రూ.4 వేల కోట్లు కేటాయించాలి

ముఖ్యమంత్రి అన్న సంగతి మరిచిపోయి వ్యవహరిస్తున్నారని అలాంటప్పుడు ఆ గ్రామాలకు సర్పంచ్లుగా ఉంటే సరిపోతుందన్నారు. ముఖ్యమంత్రులుగా ఉన్నవారు రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తన ఉగ్రరూపాన్ని చంద్రబాబు వద్ద చూపించకుండా తోక ముడిచిన పిల్లిలాగా అయిపోయారని వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు రాబట్టేందుకు చొరవ పాలని అన్నారు. ప్రకాశం జిల్లాలోని పాలకులు ప్రజలకు ప్రాతినిధ్యం వహించేలా వ్యవహరించకుండా దోచుకునే పనిలో నిమగ్నమయ్యారని విమర్శించారు. బైపాస్లు, డయాలసిస్ సేవలు కంటే ప్రజలకు మంచినీళ్లు కావాల్సిన అవసరం ఎక్కువగా ఉందని అన్నారు. ప్రజలకు సేవ చేయాలని ఉంటే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు జిల్లాలోని పాలకులందరూ నిధులు కేటాయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. జగన్మోహన్ రెడ్డి నవరత్నాలలో ఒక రత్నంగా 20 లీటర్ల నీటిని ప్రతి ఇంటికి ఇచ్చి ఉంటే బాగుండేదని అన్నారు. పీసీ పల్లిని, మోపాడును వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలన్నారు. నీళ్లు లేని ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఎలా స్థాపిస్తారని ప్రశ్నించారు. ఫ్లోరైడ్ తో ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారని, పంటలు కూడా పండని పరిస్థితి నెలకొని ఉందని పేర్కొన్నారు. చిన్న తరహా పరిశ్రమలు కూడా లేని కారణంగా దూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఈ వలసలు ఎంతకాలం కొనసాగాలని ప్రశ్నించారు. వెలగొండ సాధన కమ్యూనిస్టుల ఒకరికే సమస్య కాదని ప్రజలందరి సమస్య అని ఐక్యంగా ప్రజా ఉద్యమాలను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రం నుంచి వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించేలా చంద్రబాబు కృషి చేయాలని సూచించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించడం జరిగిందని కానీ నిధులు కేటాయింపు జరగలేదన్నారు. నందికొండ గుండ్లకమ్మ ఉద్యమాల ద్వారానే సాధించడం జరిగిందని అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్టును కూడా ఉద్యమం ద్వారానే సాధించుకుందామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివ కొండారెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాల సాధన కోసం ఈ ప్రాంతం నుంచి కోటపాటి గురుస్వామి, గుజ్జుల ఎలమందరెడ్డి వంటి కమ్యూనిస్టు నాయకులు ఎంతగానో పోరాటం చేశారన్నారు వెలిగొండ ప్రాజెక్టు పొట్టి అయితే ఎక్కువగా కనిగిరి ప్రాంతానికి ప్రయోజనం కలుగుతుందని వలసలు నివారణ జరుగుతాయని, వ్యాధుల బారిన పడకుండా ప్రాణాలు కోల్పోకుండా ఉంటారని తెలిపారు. ఈ జిల్లా పాలకులు 389 కోట్లు నిధులు వచ్చాయని సంబరపడుతూ సీఎంతో సెల్ఫీ దిగారని ఆ నిధులతో 10 సంవత్సరాలకు కూడా ప్రాజెక్టు పూర్తి కాదని అన్నారు. ఎమ్మెల్యేలను సీఎం కూడా కట్టడి చేయలేకపోతున్నారని పెట్టుబడులు రాబట్టుకొని ఎందుకు అధికారాన్ని ఉపయోగిస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ అమలు చేయకుండా హైటెక్ కంప్యూటర్ టెక్నాలజీ అంటూ కాలం వెళ్ళదీస్తున్నారని విమర్శించారు. ప్రజల పక్షాన కమ్యూనిస్టులు పోరాటాలు నిర్వహిస్తున్నారని, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి అయ్యేందుకు ప్రజా పోరాటాలను తీవ్రతరం చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోవు కాలంలో చేయబోయే ప్రజా ఉద్యమాలను ప్రజలకు వివరించారు. ఈ సదస్సులో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్, జీవి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, నాయకులు డి సోమయ్య, ఊస వెంకటేశ్వర్లు, ఊస రాజ్యలక్ష్మి, కంకణాల రమాదేవి, పీసీ కేశవరావు, కే మాల్యాద్రి, ఎం రమేష్, బడుగు వెంకటేశ్వర్లు, ఆర్ మాలకొండయ్య, పిల్లి తిప్పారెడ్డి, పి మహేష్, ఎస్ బషీరా, లక్ష్మీ ప్రసన్న, నరేంద్ర, వి మాల కొండారెడ్డి, మీగడ వెంకటేశ్వర రెడ్డి, శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమించిన భూమిని దున్నించిన తహశీల్దార్



ఆక్రమణలు, కబ్జాలకు పాల్పడే వాళ్ళ గుండెల్లో రైళ్లు పరుగులు తీస్తున్నాయి. చింతల పాలెం సర్వే నంబరు 307 లోని 11.84 ఎకరాల ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వ హయాంలో మండలంలో చక్రం తిప్పిన ఒక నాయకురాలు కబ్జాలో ఉన్న వార్త షణ్ముఖ వెలుగు దినపత్రికలో ప్రచురితం కావడంతో జిల్లా అధికారులు స్పందించారు. జిల్లా అధికారులు ఆదేశాలతో జరుగుమల్లి తహసీల్దార్ జనార్దన్ స్వయంగా సదరు భూమి లోకి వెళ్లి ప్రత్యేకంగా ట్రాక్టర్ చే దున్నించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన ప్రభుత్వ భూముల కబ్జా దారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుస్తున్నాయి. ఈ విధంగా జిల్లా లోని అన్ని మండలాల అధికారులు చర్యలు చేపడితే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకో వచ్చు అని సంకేతంగా ప్రజలు భావిస్తున్నారు.

# డిప్యూటీ సీఎంతో మాజీ మంత్రి బాలినేని సుదీర్ఘంగా భేటి

మాజీ మంత్రి బాలినేని అన్నట్లు సమాచారం. గురువారం మంగళగిరిలోని జనసేన కేంద్ర పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌తో సుదీర్ఘంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా బాలినేని జిల్లాకు సంబంధించిన పలు రాజకీయ అంశాలపై వారు చర్చించారు. అనంతరం పవన్ కళ్యాణ్‌ను ఫిబ్రవరి 5న ప్రకాశం జిల్లా పర్యటనకు రావాలని ఆహ్వానం పలికారు. పవన్ పర్యటన సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని చర్చించినట్లు సమాచారం. అదే సభలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సమయంలో పలువురు వైసీపీ నేతలు, కార్పొరేటర్లు జనసేన తీర్థం పుచ్చుకోనున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఈ చర్చ మాత్రం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# కస్తూరిబా విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ అందజేత

## మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 23)

రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి యువగలం అధినేత నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను స్థానిక కేజీబీవీ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి, ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీఎన్ఎస్వి మాజీ జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు ఆర్థిక సహకారంతో పరీక్ష సామాగ్రిని, మిఠాయిలను, పాఠశాల అవసరాల కోసం ఫర్నిచర్ ను బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింగిల్ విండో మాజీ చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూరిబా పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరును తీసుకొని రావాలని సూచించారు. క్రమశిక్షణతో విద్య నభ్యసించి తల్లిదండ్రుల కలలను సహకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు అందించి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ కటకం సజన, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, జనవరి 23)

మార్కాపురం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలుర హై స్కూల్ నందు నేతాజీ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దండలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి మాట్లాడుతూ దేశంలో జాతీయ నాయకులలో జయంతి ఒక్కటే ఉండి వర్ధంతి లేని నాయకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒకరేనని నేటి సమాజం నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని ప్రతి ఒక్కరు కూడా దేశభక్తి జాతీయ భావాలు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని, బొంతల కృష్ణ ,ఎం.చిన్నయ్య, మధ్యల లక్ష్మి దేవి, శెట్టి చంద్రశేఖర్ ,పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, సతీష్ ,బి అనిల్ కుమార్ ,చిన్న, సత్యం ,వాసవి, ప్రియ, డి కాసిం, తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

## ప్యాసింజర్ ఆటోవాహనదారులను హెచ్చరించిన సీఐ మల్లిఖార్జున, ఎస్ఐ నరసింహారావు

(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 23)

ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలమేరకు జంగంగుంట్ల గ్రామంలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని తిరిగే ఆటో వాహనదారులకు కంభం సీఐ మల్లిఖార్జున, ఎస్ఐ నరసింహారావు తీవ్రంగా హెచ్చరించారు. ఎన్నోసార్లు నచ్చజెప్పినా మీరు మీ ఇష్టానుసారంగా మమ్మల్ని ఎవరు ఏమీ చేయలేరు అనే విధంగా ప్రవర్తిస్తున్నారని, మంచిగా చెప్పినప్పుడు వినకపోతే కేసులు పెట్టక తప్పదు అంటూ కేవలం మీరు మీ స్వార్థంకోసం ఎక్కువ డబ్బులు వస్తాయి అని ఇంతమందిని ఎక్కించుకుంటున్నారే పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే తరువాత ఎంతమంది భాదపడతారో తెలియదా అంటూ ఇకపై ఇలాగే ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రయాణికులతో మీరు కూడా కనీసం జాగ్రత్త అనేది లేకుండా ఒక్కరోజు కూలీ కోసం ఆశపడి ఇంతమంది ఎలాపడితే అలా ఇంతమంది ప్రయాణిస్తున్నారే పొరపాటున అధికలోడు వలన ఆటో అదుపుతప్పితే మీ పరిస్థితి ఏమిటని ప్రతిరోజూ ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నా చూస్తూ కూడా ఎలా వెళ్ళగలుగు తున్నారని, ఏదైనా ప్రమాదం జరిగి మీరు ఆసుపత్రుల పాలయితే ఇంట్లో మీకోసం ఎదురుచూస్తున్న మీ పిల్లల పరిస్థితి ఏమిటని,మీరు క్షేమంగా ఇంటికి చేరితేనే మీరు మీ కుటుంబాన్ని పోషించుకోగలుగుతారని ఇకపై ఎప్పుడు ఇలా ప్రయాణించవద్దని ప్రయాణికులకు సీఐ, మల్లిఖార్జున, ఎస్ఐ నరసింహారావు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## విద్యార్థినులకు నోట్ బుక్స్ పంపిణి

## యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 23)

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, సాంఘిక సంక్షేమ బాలికల కాలేజీ వసతి గృహం, బీసీ సంక్షేమ బాలికల వసతి గృహం, ప్రభుత్వ బాలికల మిని గురుకుల పాఠశాలలో నారా లోకేష్ గారికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ మరియు నోట్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. సుమారు 4,000 పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, నియోజకవర్గ రైతు అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి సర్పంచి మంత్రునాయక్ మాజీ సర్పంచ్ సత్యనారాయణగౌడ్ టౌన్ అద్యక్షుడు మస్తాన్ వలి తోట మహేష్ అధికారులు, పాఠశాల సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా సర్పంచ్‌గా బోడ శ్రీశైల పతినాయుడు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 23)

ఉత్తమ సేవా సర్పంచ్‌గా ఎర్రగొండపాలెం నియోజకవర్గం వెంకటాద్రిపాలెం గ్రామ సర్పంచ్ బోడా శ్రీశైలపతి నాయుడు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన ఈనెల 26న ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా పురస్కారాన్ని పొందనున్నారు. గత పంచాయతీ ఎన్నికలలో గత ప్రభుత్వం ఉన్న సమయంలో శ్రీశైలపతి నాయుడు తెదేపా సర్పంచిగా బాధ్యతలు స్వీకరించారు. కానీ గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన చేయకున్నా కూడా పార్టీ మీద అభిమానంతో పంచాయతీలు అనేక అభివృద్ధి పనులకు శ్రీకరం చుట్టూ ఉన్నారు. వెంకటాద్రిపాలెం పంచాయతీ అంటేనే పూర్తిగా గిరిజనం ఉండే పరిస్థితి. ఈ ప్రాంతంలో అభివృద్ధి అంటే ఆషామాషీ కాదు. కానీ బోడ మాత్రం తన సొంత నిధులను వీక్షించి పాఠశాలల అభివృద్ధి రోడ్లకు మరమ్మత్తులు గిరిజన విద్యార్థులకు గిరిజనం కోసం గ్రామపంచాయతీలో అనేక శాశ్వత కార్యక్రమాల్లో నిర్వహించి ఉన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు జిల్లాకు పంచాయతీల అభివృద్ధికి కృషిచేసిన ఒక సర్పంచ్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఉత్తమ సేవా సర్పంచిగా జిల్లాలో ఒక సర్పంచ్ గా బోడ శ్రీశైల పతి నాయుడు ఎంపిక అయ్యారు. న పురస్కారం పొందనున్నారు. ఈ సందర్భంగా పంచాయతీకి చెందిన ప్రజలు గిరిజనులు సర్పంచి శ్రీశైల పతి నాయుడును అభినందించారు.





## మహిళాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**అక్షరమే మన ఆయుధం, మహిళల చదువు ప్రతి ఇంటా వెలుగు**
**యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు**





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 23)
పెద్దారవీడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఉల్లాస్ వయోజన స్వయం సహాయక శిక్షణ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... మహిళ చదువుతో స్వయంగా ఉపాధి కలిగి వారి అవసరాలను తీర్చుకోవడంతో పాటు వారి ఇంట మహిళలు నిరక్షరాస్యులుగా ఉండకూడదనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. అలాగే మహిళల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎరిక్షన్ బాబు తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించి మెటీరియల్‌లను పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ మండల ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జండా రవి, సర్పంచి ఆకుమల్ల శ్రీనివాస్ రెడ్డి, ఇండ్ల రామకృష్ణారెడ్డి, నాయకులు రైతు సంఘ నాయకుడు కొండ గురవయ్య, పాల్ అంకయ్య, బొచ్చు వెంకటేశ్వర్ రెడ్డి, తెలిపాలు, స్థాయి అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసిన మంత్రి గొట్టిపాటి**





(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, జనవరి 23)
రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఏపీ మైనార్టీ కార్పొరేషన్ సలహాదారు ఎం.ఏ.షరీఫ్‌ల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. నారా లోకేష్ జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దావోస్ పర్యటనలో నారా లోకేష్ రాష్ట్రం కోసం చేస్తున్న కృషి ఫలించాలి, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు రావాలి, రాష్ట్ర యువత భవిష్యత్తు బాగుండాలని నేతలు కాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాతర్ల రమేష్, ఏవీ రమణ, కోడూరి అఖిల్ కుమార్, హసన్ బాషా, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 23)
మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినాన్ని పురస్కరించుకొని పరాక్రమ దివస్ ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి. లక్ష్మీ సుధారాణి గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఇలాంటి మహనీయులను నిత్యం స్మరించుకోవాలి అని, వారి పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఐక్యుఏసి కో-ఆర్డినేటర్ మాణిక్యరావు మాట్లాడుతూ నేతాజీ జీవిత విశేషాలను, జాతీయ ఉద్యమంలో సుభాష్ చంద్రబోస్ పాత్రను విద్యార్థులకు చక్కగా వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కి ఘనంగా నివాళులర్పించారు.




# పశ్చిమ ప్రకాశం దారిద్ర్యాన్ని పారద్రోలేలా వెలుగొండను పూర్తి చేయాలి

**సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు**

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, హనుమంతునిపాడు, జనవరి 23)





కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో గురువారం ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు పాల్గొని మాట్లాడారు. అత్యంత వెనుకబడిన ప్రాంతమైన షాడో జోన్ ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేశారు తప్ప నిధుల కేటాయించి అభివృద్ధి చేసేందుకు నాటి నుంచి నేటి వరకు పాలకులు దృష్టి సారించలేదని అన్నారు. తక్కువ ఖర్చుతో పశ్చిమ ప్రకాశం కు ఎక్కువ ప్రయోజనం కలిగించే వెలుగొండ ప్రాజెక్టును కాంగ్రెస్, వైసిపి, టిడిపి పార్టీలు అన్ని నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు 80% పనులు పూర్తికాగా 8 వేల కోట్లు ఖర్చు పెట్టారని ఇక 4వేల కోట్లు ఖర్చు చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నాడు ఎన్టీఆర్ ప్రాజెక్టుకు రూపకల్పన చేస్తే చంద్రబాబు శంకుస్థాపనతో సరిపెట్టారన్నారు. తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి భూమి పూజ చేశారని ప్రాజెక్టు పూర్తి చేయటం మరిచారన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్టుపై దృష్టి సారించలేదని పోలవరం పైనే దృష్టి పెట్టి వేల కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. ఏ ప్రభుత్వం వచ్చిన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు తగినన్ని నిధులు కేటాయించడంలో వైఫల్యం చెందుతున్నారని ఫలితంగా ఈ ప్రాంత వెనుకబాటుతనం కొనసాగుతుందన్నారు. ఆయా ప్రభుత్వాల నిర్లక్ష్యాలకు వ్యతిరేకంగా వెలిగొండ ప్రాజెక్టు సాధన కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయితే ఎక్కువ ప్రయోజనం కలిగేది కనిగిరి ప్రాంతానికేనని తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తన ఉగ్రరూపాన్ని సీఎం చంద్రబాబు వద్ద చూపించి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయ్యేలా నిధులు రాబట్టాలని సూచించారు. ప్రజల ప్రాణాలు కోల్పోకుండా శుద్ధ జలాలు అందించేలా చొరవ చూపాలని అన్నారు. ఉగ్ర నరసింహారెడ్డి తో పాటు ప్రకాశం జిల్లాలోని పాలకులందరూ పట్టుబట్టి త్వరలో ఏర్పాటుచేసే బడ్జెట్లో తొలి దశగా 2000 కోట్లు రెండవ దశగా మరో రెండు వేల కోట్లు కేటాయింపు జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పార్టీలకతీతంగా ప్రకాశం జిల్లా అభివృద్ధికి పాటుపడాలని జిల్లా పాలకులకు సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీ ఫ్, జీవి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసికేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మా రాజయ్యకు డాక్టరేట్ ప్రధానం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 23)
యర్రగొండపాలెం మండలంలోని గొళ్ళవిడిపి గ్రామానికి చెందిన గుమ్మా రాజయ్యకు సౌత్ఆఫ్రికా లోని ఎపికైజో ప్రోఫిటిక్ బైబిల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. గుమ్మా రాజయ్య చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన ఆ యూనివర్సిటీ ఆయనను గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసి ఆన్లైన్ ద్వారా సర్టిఫికెట్ ను పంపింది. గుమ్మా రాజయ్య ఇప్పటికే వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. నిత్యం వికలాంగు సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్నారు. వారికి ఇండ్ల స్థలాలు ఇప్పించడంలోనూ, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయించడంలోనూ కృషి చేస్తున్నారు.ముఖ్యంగా అర్హులైన ప్రతి వికలాంగునికి సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయించడంలో కీలకంగా నిలుస్తున్నారు. ఇలా ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన సౌత్ ఆఫ్రికాలోని ఏపీకైజో ప్రొఫెటిక్ బైబిల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది.


EPIKAIZO PROPHETIC BIBLE UNIVERSITY
WESTERN CAPE.WELLINGTON 7655.SOUTH AFRICA
Email :phillipsduncanleekyle@gmail.com
Mobile : +27793528962
HONORARY DOCTORATE DEGREE
The Board of Regents of the EPB University hereby
confer upon
GUMMA RAJAIAH (SOCIAL ACTIVIST)
the degree of
DOCTOR OF PHILOSOPHY
Together with all the honors ,rights and privileges pertaining thereunto in witness of, this certificate is conferred bearing the seal of the school and the signature of its officers.
22ND. JANUARY, 2025
REG.NO:022/2022

ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ గ్రహీత గుమ్మా రాజయ్య మాట్లాడుతూ తాను వికలాంగుడు అయినప్పటికీ నిత్యం వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానన్నారు. వాటితో పాటు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన సౌత్ ఆఫ్రికాలోని ఎపికైజో ప్రోఫిటిక్ బైబిల్ యూనివర్సిటీ తనకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని డాక్టర్ గుమ్మా రాజయ్య తెలిపారు.తనకు గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసి ప్రదానం చేసిన ఎపికైజో ప్రొఫెటిక్ బైబిల్ యూనివర్సిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వెల్ నెస్ సెంటర్ ప్రజలకి మంచి సేవలు అందించాలి

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)
మారుతున్న జీవన శైలి కారణంగా వచ్చే మధుమేహం, హైపర్ టెన్షన్ లాంటి వాటి నుంచి ముందు జాగ్రత్తలు పాటించాలని అందులో భాగంగా జి జి హెచ్ (రిమ్స్) లో ఏర్పాటు చేసిన వెల్ నెస్ సెంటర్ ప్రజలకి మంచి సేవలు అందించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆకాంక్షించారు. ఒంగోలు నగర మేయర్ సుజాతతో కలిసి ఆయన జి జి హెచ్ లో ఏర్పాటు చేసిన వెల్ నెస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో వుందని, ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వెల్ నెస్ సెంటర్ లు ఏర్పాటు చేశారని తెలిపారు. అన్ని సదుపయాలను సమకూర్చి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వచ్చే నెల మొదటి వారంలో కలెక్టర్ మరియు ఇతర ఎమ్మెల్యే లతో కలిసి జి జి హెచ్ లో పూర్తి స్థాయిలో సమీక్ష చేస్తామని, పేషంట్ల కోసం అవసరం అయితే దాతల సహకారంతో కావాల్సిన వాటిని సమకుర్చుతామని తెలిపారు. రిమ్స్ కు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. మేయర్ జి సుజాత మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం అందరూ కృషి చెయ్యాలని, మంచి ఆహారం, వ్యాయామం అవసరం అని, వెల్ నెస్ సెంటర్ ప్రజలకి ఉపయోగ పడలాని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మేయర్ చేతుల మీదగా జి జి హెచ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జి జి హెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ టి జమున, అడ్మిని స్ట్రేటర్ కె ఆదెయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డా ఏ ఏడుకొండల రావు, డెప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ బాలాజీ నాయక్, కమ్యూనిటీ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ శ్రీదేవి, వెల్ నెస్ నోడల్ అధికారి డాక్టర్ బి.తిరుమల రావు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ కర్త డా హేమంత్ , సీఎస్ఆర్ఎంవో డాక్టర్మాధవి లత , ఏపీఎంఎస్ఐడీసీ అధికారులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసిన వైపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు**

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 23)
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా గురువారం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చి నాణ్యమైన విద్యను అందజేయడంతో పాటు, రాష్ట్ర



అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యక్తి నారా లోకేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, నియోజకవర్గ రైతు అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి సర్పంచి మంత్రునాయక్ మాజీ సర్పంచ్ సత్యనారాయణగౌడ్ టౌన్ అద్యక్షుడు మస్తాన్ వలి తోట మహేష్ అధికారులు, పాఠశాల సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 25న శ్రీగిరిలో ఆలూరు వెంకట రమణరావు కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన

**హాజరుకానున్న ఉమ్మడి హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కె జి శంకర్,**
**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్,**
**రిటైర్డ్ ఏపి పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ జి సూర్య ప్రకాశరావు**
**మధ్యాహ్నం 12 గంటలకు శ్రీగిరి దేవస్థానం కళ్యాణ మండపంలో అభినందన సభ**
**సాయంత్రం 6 గంటలకు వకుళారాధన**
**డాక్టర్ విబి సాయి కృష్ణ యాచేంద్రచే సంగీత గేయధార కార్యక్రమం**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)
ప్రముఖ పారిశ్రామికవేత్త, నీరజా గ్రూపు సంస్థల అధినేత, జ్యోతిష్య శాస్త్రవేత్త, శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాత, వ్యవస్థాపక ధర్మకర్త, మంచితనానికి మానవత్వానికి దాతృత్వానికి మరో పేరైన దివంగత ఆలూరు వెంకట రమణా రావు కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన ,ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు శ్రీగిరిలో నిర్వహిస్తున్నట్లు కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పరిపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ఆలూరు జై శంకర్ వెల్లడించారు. ఆలూరు వెంకట రమణారావు సంగీత సాహిత్య ధార్మిక ఆధ్యాత్మిక సామాజిక సేవా రంగాలకు, వేద విద్యా వ్యాప్తికి చేసిన సేవలను భావితరాల వారికి తెలియ చెప్పే లక్ష్యంతో ఆలూరు వెంకటరమణారావు కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు వెల్లడించారు. 25వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు శ్రీగిరిలో జరిగే ఆలూరు వెంకట రమణారావు విగ్రహ ప్రతిష్టాపన ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కెజి శంకర్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, రిటైర్డ్ పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ జి సూర్య ప్రకాశరావు, ఏపీ హైకోర్టు అడ్వకేట్ వి ఉమాదేవి, ప్రముఖ సంగీత విద్వాంసులు డాక్టర్ వీబి సాయికృష్ణ, యాచేంద్ర, తదితరులు పాల్గొంటారు. విగ్రహావిష్కరణ అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీగిరి దేవస్థానం కళ్యాణ మండపంలో అభినందన సభ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఆలూరు సీతారామమ్మ స్మారక వకుళారాధన కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ సంగీత విద్వాంసులు డాక్టర్ విబి సాయి కృష్ణ యాచేంద్ర చే సంగీత గేయధార కార్యక్రమం జరుగుతుంది. డాక్టర్ రామచంద్రుని రమేష్ కృష్ణ (వస్తు నిర్దేశం), డివిఎం సత్యనారాయణ (ఇష్ట పద ప్రయోగం), పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి (పద నిషేధం), పొన్నూరు వెంకట శ్రీనివాసులు (మంచి ముచ్చట్లు), భాగి కృష్ణమూర్తి (రాగ తాళ నిర్దేశం) పృచ్ఛకులుగా పాల్గొంటారు. ఆలూరు వెంకట రమణారావు విగ్రహ ప్రతిష్ఠ, ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు అభినందన సభ, సంగీత గేయ ధార కార్యక్రమాలలో ఆలూరు వెంకట రమణారావు అభిమానులు సంగీత సాహిత్య ఆధ్యాత్మిక సామాజిక సేవా రంగాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తలు కోరారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసన

**26న మోటార్ సైకిల్, ట్రాక్టర్ ర్యాలీ**
**చర్చలు కాదు, పంటలకు మద్దతు ధర కావాలి**
**డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి**
**మోడీ ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలి**
**కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను యధావిధిగా అమలు చేయాలి**
**వ్యవసాయ రంగాన్ని కాపాడుతున్న కౌలు రైతులకు నేరుగా పంట రుణాలు ఇవ్వాలి**
**ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచాలి, కూలి పెంచాలి**
**సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ రంగారావు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)

కేంద్ర ప్రభుత్వ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26వ తేదీన ఒంగోలులో జరిగే జిల్లాస్థాయి మోటార్ సైకిల్, ట్రాక్టర్ ర్యాలీలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో రంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టే రైతాంగం పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. ఏడాది పాటు సాగిన రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలి వేసిందన్నారు. రైతు ఉద్యమానికి తలవంచి రద్దు చేసిన నల్ల వ్యవసాయ చట్టాలను తిరిగి అమలు చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన సహకార చట్టం, వ్యవసాయ సాంకేతిక చట్టం మొత్తం రైతాంగాన్ని కార్పొరేట్ కంపెనీల పెత్తనం కిందకి తెచ్చేందుకేనని ధ్వజమెత్తారు. సహకార చట్టంలో చేసిన మార్పుల వల్ల సహకార పరపతి సంఘాలు, పాడి సహకార సంఘాలు, మత్స్య సహకార సంఘాలు మొత్తం కార్పొరేట్ కంపెనీల గొడుగు కిందకు తీసుకురాటమే లక్ష్యంగా తయారు చేసినవన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రైతాంగం పండించిన పంటలకు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు సీటు ప్లస్ 50% ప్రకారం మద్దతు ధర నిర్ణయించి, దానికి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను యధాతధంగా అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక కోడ్ ల వల్ల కార్మికులు తమ హక్కులను కోల్పోవడమే కాకుండా, బానిసలుగా మారుతారని అన్నారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని కాపాడుతున్న కౌలు రైతులకు నేరుగా పంట రుణాలు ఇవ్వటమే కాకుండా, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే, పరిహారం కౌలు రైతులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచడమే కాకుండా, కూలి కూడా పెంచాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కేవలం గ్రామీణ ప్రాంతంలోనే కాకుండా, పట్టణ పేదలకు కూడా అమలు చేయాలన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికుల రుణ విముక్తి చట్టం తేవాలని, ఆహార భద్రత చట్టం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈనెల 26వ తేదీన ఒంగోలులో జరిగే బైక్, ట్రాక్టర్, ఆటో ల ర్యాలీలో జిల్లాలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పేదలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కె హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు చేపట్టాలి

**ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 23)

ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఏపీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా నేడు బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం నందు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యార్థులకు అనేక సంస్కరణలు తీసుకొని రావడం జరిగింది. విద్యార్థులందరూ మెరుగైన భవిష్యత్, ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని ఉన్నత ఉద్యోగాలు చేపట్టాలని తెలిపారు. అనంతరం దాదాపు ఒక వేయి మంది విద్యార్థులకు తన సొంత ఖర్చుతో స్వీట్ పంపిణీ చేయగా మార్కాపురం మున్సిపల్ హ్యాట్రిక్ కౌన్సిలర్ తాళ్ళపల్లి సత్యనారాయణ విద్యార్థులందరికీ పెరుగు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టి కృషితో నిర్వహించగా డాక్టర్ మౌలాలి, వెంకటరెడ్డి,బొంతల హరిక్రిష్ణ పాల్గొన్నారు.

## బండ్లమిట్ట సెంటర్‌లో నేతాజీకి నివాళి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)

నేతాజీ సుభాష్ చంద్రబోస్ 139 వ జయంతి సందర్భంగా ఒంగోలులోని బండ్లమిట్ట సెంటర్ కార్గిల్ బొమ్మ దగ్గర బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళు లు అర్పించారు. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా యోగయ్యయాదవ్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ మూడు సార్లు జాతీయ కాంగ్రెస్ పార్టీ కి అధ్యక్షులుగా చేసి మహాత్మా గాంధీజీ విధానాలు ను విభేదించి పార్టీకి రాజీనామా చేశారు అని, అహింసావాదముతోనే అంగ్లేయులపై పోరాడి దేశానికి స్వాతంత్ర్యము సంపాదించాలి అంటే దాన్ని విభేదించి న సుబోస్ చంద్ర బోసు సాయుధ పోరాట ము తోనే స్వాతంత్ర్యము సంపాదించాలని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించి అంగ్లేయులపైన పోరాటము చేసిన మహోన్నత వ్యక్తి సుభాష్ చంద్ర బోసు అని. 1945లో ఆయన విమాన ప్రమాదంలో మరణించారా లేక తప్పించుకున్నారా అనేది ఈ రోజు వరకు మిస్టరీ గానే మిగిలి పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆయన మరణాన్ని రహస్యంగా ఉంచటం సిగ్గు చేటు అని విమర్శిస్తూ ఆయనకు ఘనముగా నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయన 23 జనవరి 1897 లో కటక్‌లో జన్మించారు అని ఉన్నత విద్యావంతులు అని, ఆంగ్లేయుల పాలన ను వ్యతిరేకిస్తూ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించి ఆనేక మంది యువతను చేర్చుకుని సాయుధ పోరాటం చేసి మూడవ ప్రపంచ యుద్ధములో పాల్గొని దేశ స్వాతంత్ర్యము కోసం అహర్నిశలు పోరాడిన యోధుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమములో బిజెపి



జిల్లా మాజీ అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శులు డి.శివాజీ యాదవ్, నాగేశ్వరరావు. యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పి.దామోదర్, సింగోటి రాజేష్ వర్మ, ఏ.అనిల్,కాటా రాధాకృష్ణమూర్తి. కొఠారి సుధాకర్ యాదవ్.ఓబీసీ మోర్చా నాయకులు డి.శ్రీనివాసరావు. ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.మోజి. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పి లక్ష్మన్, కోలా వాసు, ఆచారి, వై సురేష్, స్థానికులు పాల్గొన్నారు.

## నిరక్షరాశ్యులను అక్షరాశ్యులుగా చేయడానికి ఉల్లాస్ కార్యక్రమం

**యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షిన్ బాబు**

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 23)



స్వయం సహాయక సంఘాలలో డ్వాక్రా మహిళలు నిరక్షరాశులను అక్షరాసులుగా చేయడానికి ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షిన్ బాబు అన్నారు. గురువారం పెద్దారవీడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఉల్లాస్ అక్షర వెలుగు కార్యక్రమం వెలుగు ఏరియా కోఆర్డినేటర్ అధ్యక్షతన జరిగింది. అనంతరము ఎరిక్షిన్ బాబు మాట్లాడుతూ ప్రతి వాలంటీరు పదిమంది నిరక్షరాసులైన మహిళలకు చదువు చెప్పి వారిని చదవడం రాయడం అంకెల పరిజ్ఞానంలో నేర్పించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో నిరక్ష నిరక్షరాశులను 4920 మందిని అక్ష అభ్యాసకులుగా గుర్తించామని ఏరియా కోఆర్డినేటర్ డి దానం తెలిపారు. వయోజన విద్య ఉపసంచాలకులు పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 492 మంది వాలంటీర్లను గుర్తించామని వారిద్వారా వారి శిక్షిస్తారా 4920 నిరక్షరాశులకు శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాన్ సుందరం, వయోజన విద్య సూపర్వైజర్స్ కే వెంకటేశ్వర్లు, రజిని, మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జడ్డా రవి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, సర్పంచులు ఇండ్ల రామకృష్ణారెడ్డి, ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు దండా వెంకటేశ్వర రెడ్డి, భూతపాటి అబ్రావతి, ఏపీఎంలో ఆర్ కృపమ్మ, డి పోలయ్య, ఎన్ వెంకటయ్య, పి శ్రీనివాసరావు, పీ ఎడ్వర్డ్ పాల్గొన్నారు.

## పెదచర్లోపల్లి శాఖ గ్రంథాలయం తనిఖీ

(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, జనవరి 23)

పెదచర్లోపల్లి శాఖా గ్రంథాలయాన్ని గురువారం ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆకస్మిక తనిఖీ



నిర్వహించారు. గ్రంథాలయంలోని రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరచారు. మండలంలో గల అన్ని పంచాయితీలలో గ్రంథాలయాలకు కట్ట వలసిన గ్రంథాలయ సెస్సు కట్టించే విధంగా కృషి చేయాలని, ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు గ్రంథాలయం స్వీపర్ చేత తెరిపించి, దినపత్రికలు పాఠకులకు అందుబాటులో ఉంచమని తగు సూచనలు జారీ చేసినట్లు ఇంచార్జ్ గ్రంథాలయ నిర్వహణా అధికారి షేక్ అహ్మద్ షరీఫ్ తెలిపారు.

## మహిళా ఉద్యోగులకు వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)

ఏపీ జెఏసి అమరావతి మహిళా విభాగం ప్రకాశం జిల్లా చైర్పర్సన్ ఎన్ జయలక్ష్మి ,కార్యవర్గ సభ్యులు గురువారం గౌరవ ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులకు వారు పని చేయుచున్న చోట వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలని, ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం ప్రకాశం జిల్లా వారికి అసోసియేషన్ కార్యకలాపాల నిమిత్తం కలెక్టర్ వారి కార్యాలయం నందు ఒక రూము కేటాయించవలసిందిగా, అసోసియేషన్ భవనం ఏర్పాటు చేయుటకు ఒంగోలు పట్టణం నందు స్థలం కేటాయించవలసిందిగా కోరుతూ అర్జీ ఇవ్వడమైనది. ఈ విషయంలో కలెక్టర్ వారు సానుకూలంగా స్పందించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల ప్రతినిధులు, కలెక్టర్ కార్యాలయం మహిళా సిబ్బంది పాల్గొని ఉన్నారు.

## యాగంటి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 23)



మాచర్ల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం నందు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నారా లోకేష్ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజా సేవకుడిగా, ప్రజా నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షిస్తూ కోదండ రామాలయం నందు యాగంటి మల్లికార్జున రావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి నోటిని తీపి చేసుకొని నారా లోకేష్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయ అరంగేట్రం చేసి దినదినాభివృద్ధి చెందుతూ పలువురు సీనియర్ నాయకుల మన్నలను పొందుతూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజా సేవకుడు ప్రజా నాయకుడు నారా లోకేష్ అని ,అలాంటి వ్యక్తి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రిగా పనిచేయడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. యువతకు స్ఫూర్తిగా, నవ శకం వారధిగా, యువత కోసం భవిత కోసం నవత కోసం నడుము కట్టిన యువకెరటం, కోటికి పైగా సభ్యత్వాల నమోదు తో సరికొత్త చరిత్రను ఆవిష్కరించిన యంగ్ డైనమిక్ లీడర్ నారా లోకేష్ అని అలాంటి వ్యక్తి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.యువ గళం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోనికి తీసుకురావడంలో నారా లోకేష్ ఒక ప్రత్యేక పాత్రను పోషించారని అధికారంలోకి వచ్చి మంత్రి పదవి బాధ్యతలను స్వీకరించి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే ధ్యేయంతో నిరంతరం పెట్టుబడిదారులతో, పారిశ్రామికవేత్తలతో మంతనాలు జరుపుతూ రాష్ట్రానికి టిసిఎస్ డెవలప్మెంట్ సెంటర్ మరియు ఆర్ఎస్సీఎల్ మెటల్ స్టీల్ కార్పొరేషన్ వంటి పరిశ్రమలను మన రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్ కు దక్కుతుందన్నారు .అలాగే గత మూడు రోజుల నుండి దావోస్ లో జరుగుతున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో కూడా పాల్గొని నిరంతరం పలువురు పారిశ్రామికవేత్తలతో చర్చలు జరుపుతూ ఆంధ్ర రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడానికి ఆయన పడుతున్న తపన ఎనలేనిది అన్నారు .భారతదేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని విధంగా సుమారు కోటి 20 వేలకు పైగా పార్టీ సభ్యత్వాలను నమోదు చేసి కార్యకర్తలకు అండగా ఉండడమే కాక,, పార్టీ సభ్యత్వం పొందిన వారికి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తూ వారి కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించడంలో నారా లోకేష్ ప్రథముడు అని కొనియాడారు.నిరంతరం ప్రజా సమస్యలను తెలుసుకుంటూ యుద్ధ ప్రాతిపదికన సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపే చొరవా పలువురికి ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమానుకూల మార్పులను తీసుకొని వస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తూ కార్పొరేట్ విద్యను ప్రతి విద్యార్థికి అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో డిజిటల్ క్లాస్ రూమ్ లను, డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసిన ఘనత నారా లోకేష్ కి దక్కుతుందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టి తద్వారా ఇంటర్మీడియట్ విద్యను పేదవాడికి సైతం అందుబాటులోకి తేవడానికి నారా లోకేష్ ఎనలేని కృషి చేశారన్నారు. ఐటీ రంగా అభివృద్ధిలో భాగంగా దావోస్ లోజరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశాల్లో ఎంతోమంది పారిశ్రామికవేత్తలతో పెట్టుబడులకు అంగీకరించే విధంగా చేయడంలో ఆయన మాట్లాడే విధానం ఎంతోమంది సీనియర్ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. నారా లోకేష్ దేవుని ఆశీస్సులతో ఆనందంగా జీవిస్తూ ఇంకా ఉన్నతమైన పదవులు నిర్వహించాలని రాష్ట్రంలోని యువతకు ఆదర్శంగా నిలవాలని పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నట్లు గా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ శ్రీనివాస్ రావు, తిక్క కొండలు, దుర్భాగుల ప్రసాద్, గాజుల ఆంజనేయులు ,ఎస్టి నాయకులు బ్రహ్మం, తెలుగు యువత నాయకులు వీరు, బొట్టు కోటేశ్వరరావు, మల్లెల శివ, మంగళ శ్రీను, రామాలయం కమిటీ చైర్మన్ బచ్చు రామారావు, గోవిందు, ముస్లిం మైనారిటీ నాయకులు మస్తాన్ వలి, పలువురు ఎన్డిఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో కుష్టు నివారణ సర్వే



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 23)

దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాల వైద్య అధికారులు కృష్ణ చైతన్య, రవి కిరణ్ ఆదేశాల మేరకు మండలంలోని 15 సచివాలయాల్లో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో అనుమానిత మచ్చలున్న వారిని పరీక్షించి ఆన్లైన్లో పొందుపరుస్తున్నారు. రాగి రంగులో ఉన్న మచ్చలు, స్పర్శ తెలియని మచ్చలు, పొడలుగా ఉండమచ్చలు, చెమట పట్టని మచ్చలు, చర్మానికి ఉబ్బెత్తుగా ఉండే మచ్చలు, వెంట్రుకలు ఊడిపోయిన మచ్చలు, ముఖంపై చర్మం మెరుస్తున్నట్టు ఉన్నవారిని అనుమానిత లేప్రసి మచ్చలుగా నమోదు చేసి సర్వే చేస్తున్నారు. ఆరోగ్య పర్యవేక్షకులు ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు చేసే సర్వేని ఏఎన్ఎం సహకారంతో పర్యవేక్షణ జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, ఎమ్మెల్యే హెచ్ పిలు ఎన్ సుబ్బారావు, ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ బాబు పర్యవేక్షకులు శ్రీనివాస్, జ్యోతి, సుజాత పాల్గొన్నారు.

# రోడ్లపై జాగ్రత్తగా వాహనాలు నడపండి

## ఆర్టీవో అమర నాయక్





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 23)

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మార్కాపురం పట్టణంలోని ఎస్వీకేపీ కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీ ఉంటుందని ఆర్టీవో అమర్ నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు తెలిపారు. ఈ సందర్భంగా మాధవరావు అధ్యక్షతన రహదారి భద్రతా ప్రచారం-శ్రద్ధ వహించండి అంటూ నిర్వహించిన వాక్తాన్ ర్యాలీని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, సబ్ ఇన్స్పెక్టర్లు, ర్యాలీని కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ రహదారి భద్రత మహాసయోత్సవాలలో ప్రజలకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రయాణం చేసే ప్రతి వ్యక్తి వాహనాలపై ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, హెల్మెట్ ధరించి ఇంటిదగ్గర ఎదురుచూస్తున్న కుటుంబం కోసం జాగ్రత్తగా గమ్యం చేరాలని ఆర్టీవో అమర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ స్టూడెంట్స్, ఎన్సిసి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 23)

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కంభం మండల తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కంభం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి నారాలోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం యువ నాయకుడు నారా లోకేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్‌కు తరలివచ్చిన అర్జీదారులు

## - వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు

## - శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ - మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, జనవరి 23)

సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తారు. వారి నుండి ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డిలు అర్జీలు స్వీకరించి అర్జీదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అధికారులతో ఫోన్లలో మాట్లాడి.. వచ్చిన అర్జీల సమస్యలను వారికి తెలియజేసి వెను వెంటనే పరిష్కరించేలా ఆదేశిచారు. 2018 లో నాడు చంద్రబాబు నాయుడు మహిళల మీద ఉన్న గౌరవ అభిమానాలతో పశువైద్యశాలల్లో పనిచేయుటకు 6400 మంది డ్వాక్రా మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కల్పించారని. పశు సఖి వర్కర్స్‌గా రైతులకు డాక్టర్స్ కు వారధిగా పనిచేస్తున్న తమను గత ప్రభుత్వం తొలగించి తమకు అన్యాయం చేసిందని దయ చేసి తమను తిరిగి విధుల్లోకి తీసుకొని న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లా అచ్చెంపేటకు చెందిన సందేపోగు రాజు నేడు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్ లైన్ చేయమంటే అధికారులు పట్టించుకోవడంలేదని.. దయ చేసి తమ భూమిని ఆన్ లైన్ చేసేలా చూడాలని వేడుకున్నారు. విజయవాడకు చెందిన గోవిందరావు విజ్ఞప్తి చేస్తూ.. విజయనగరం జిల్లా డెంకాడ మండలం బంటుపల్లి గ్రామంలో తన తండ్రి పొలం కొనుగోలు చేశారని.. తాము విజయవాడలో ఉండి అక్కడి పొలాన్ని కౌలుకు ఇవ్వగా.. అధికారులు కబ్జాదారులు కుమ్మక్కై రికార్డుల్లో పేర్లు మార్చారని దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లా నందవరం మండలం కనకవీడు గ్రామానికి చెందిన ఈదిగ వీరన్న విజ్ఞప్తి చేస్తూ.. 1971 లో తమ నాన్నగారు కొనుగోలు చేసిన భూమిని సీ. నాగేశ్వరరావు అనే వ్యక్తి అక్రమంగా ఆన్ లైన్ చేయించుకున్నాడని.. దీనిపై సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని అయినా ఎటువంటి పరిష్కారం దొరకలేదని.. దయ చేసి ఈ అక్రమ





ఆన్ లైన్ ను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన గోనుగుంట్ల పూర్ణచంద్రరావు విజ్ఞప్తి చేస్తూ.. తాను ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్డ్ అయ్యానని.. రిటైర్డ్ అయిన తరువాత తనకు రావాల్సిన బకాయి డబ్బులు ఇవ్వమంటే అధికారులు ఏదోక సాకుతో తిప్పుకుంటున్నారని.. దయ చేసి తన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లాకు చెందిన పలువురు పోలవరం నిర్వాసితులు అర్జీలు ఇస్తూ.. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నాడు 18 సంవత్సరాలు దాటి పెళ్లి కాని అమ్మాయిలకు కూడా పరిహారం ఇస్తామని చెప్పారని.. నేడు పరిహారం ఇవ్వకుండా అధికారులు తమను ఇబ్బంది పెడుతున్నారని. పరిహారం ఇవ్వడానికి ఉన్న సమస్యను పరిష్కరించి తమకు కూడా నిర్వాసిత పరిహారం అందజేయాలని తల్లవరం గ్రామానికి చెందిన కుంజం విజయలక్ష్మీ, ఇరపం లక్ష్మీ, కొండ్రుకోటకు చెందిన యండపల్లి పరిమళ, తదితరులు గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశారు.

# గురవారెడ్డిపాలెంలో లోకేష్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, జనవరి 23)

సంతనూతలపాడు మండలం "గురవారెడ్డిపాలెం" గ్రామంలో యువగళం సారథి తెలుగు దేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మెండేం రాంబాబు,పాలేటీ వెంకటేశ్వర్లు, కొండ్రు మోషే,పులి వెంకటేష్, ఐటీడీపీ తొట్టెంపూడి చిరంజీవి,కొండ్రు బ్రహ్మయ్య, పాలేటీ ఆనంద రావు,కొండ్రు ఓంకారయ్య, పాముల అవినాష్, కొండ్రు పోతులురయ్య, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన పాలనే పవన్ కళ్యాణ్ లక్ష్యం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 23)

పారదర్శకమైన పాలనే పవన్ కళ్యాణ్ లక్ష్యం అని జనసేన నాయకులు కిషోర్ గునుకుల అన్నారు. అందుకు గుర్తుగా చమటోర్చే పేదవాడి కష్టాన్ని తీర్చే టీ గ్లాసుని గుర్తుగా ఎంచుకున్నారు. ఉద్వేగంగా ఎదురుచూసిన గాజు గ్లాసు ఈ రోజు జనసేన పార్టీ సొంతం అని పేర్కొన్నారు. గాజు గ్లాసును శాశ్వత ఎన్నికల గుర్తుగా ఎన్నికల సంఘం గుర్తించిన సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యాలయం గోమతి నగర్ నందు జనసేన నాయకులు,వీర మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు నాకు




గాజు గ్లాసును శాశ్వత ఎన్నికల గుర్తుగా కేటాయించడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఒకే ఒక్క సీట్ దగ్గర నుంచి 100% స్ట్రోకింగ్ రేట్ తో భారతదేశ రికార్డు సాధించిన జనసేన కి ఈరోజు ఎన్నికల సంఘం గాజు గ్లాసులు మాకు కేటాయించిందన్నారు. ఇల్లేమో దూరం అన్నాడు ప్రతి పేదోడి హృదయానికి దగ్గరయ్యాడు. దట్ ఈజ్ పవన్ కళ్యాణ్ అన్నారు. దారంతా గతుకులు అన్నారు. గుంటలు మిట్టల ప్రాంతానికి రోడ్లు వేసేందుకు కారణభూతుడయ్యాడు. దారంతా చీకటి అన్నారు. ఎన్నో గ్రామాలకు వెలుగు నింపేందుకు గ్రామ సభలతో ముందుకు వెళ్తున్నారు.. జన జాగృతే తన ఆశయంగా ముందుకు వెళుతున్న చైతన్యానికి మారు పేరు మా పవన్ కళ్యాణ్ అన్నారు. కేటాయించిన గుర్తుకు దగ్గరగా ఉన్న గుర్తును పెట్టుకుంటేనో..పోటీ లో అభ్యర్థి పేరుకు దగ్గరగా ఉన్న పేరుని నిలబెడితేనో ప్రజల నమ్మకాన్ని పొందారు. అన్ని వర్గాలు వారు బేషరతుగా పవన్ కళ్యాణ్‌ను ఈరోజు తిరుగులేని నాయకుడిగా ఒప్పుకుంటున్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఆశయాలను పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను మారుమూల ప్రతీ పల్లెలకు వారి పేదల జీవన ప్రమాణాలు మెరుపుచేందుకు మా వంతు ప్రయత్నం చేస్తామని తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు మల్లికార్జున యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్,కార్పొరేషన్ ఇంచార్జ్ సుజయబాబు, వెంకటగిరి నియోజకవర్గపు నాయకులు జంపాల ప్రకాష్,కిష్టయ్య,కోవూరు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శ్రీనివాసులు రెడ్డి,కృష్ణ,పెన్నా జిల్లాల కోఆర్డినేటర్ కోలా విజయలక్ష్మి,జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం పట్టణంలో ఘనంగా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 23)

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఆశాకిరణం, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు మార్కాపురం పట్టణంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలోని బొగ్గవరపు కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 302 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ సందర్భంగా బొగ్గవరపు వారి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే వారు భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ లోకేష్‌బాబు జన్మదినం అంటే తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు పండుగ రోజు అని లోకేష్ బాబు నిండు నూరేళ్లు జీవించాలి అని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. మా పెద్దాయన చంద్రబాబు నాయుడు ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ లోకేష్ బాబుకి ఉంటాయని ఈ త్రిమూర్తులు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం



కష్టపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు దావోస్ పర్యటనతో రాష్ట్రంలోకి పెట్టుబడుల ప్రవాహం రాబోతుందని ఇది రాష్ట్ర అభివృద్ధికి మేలు మలుపు అని అన్నారు. పిలుపునిచ్చిన 24 గంటల్లోనే మెగా రక్తదాన శిబిరం ఇంత భారీగా నిర్వహించిన కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గంలోని ఆయా మండలాల నుండి తెలుగుదేశం నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున, మాజీ ఏఎంసి ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు మాలపాటి వెంకట్రెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య, పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.






# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినోత్సవం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 23)

బెల్లంకొండ నగర్ బిజెపి కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జన్మదినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొని ప్రసంగిస్తూ భారత స్వాతంత్రోద్యమంలో గాంధీజీ తదితర నాయకులు అహింసావాదంతో స్వాతంత్రం సాధించవచ్చునని భావిస్తే నేతాజీ సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను త్వరగా పారద్రోల వచ్చునని నమ్మి ఆచరణలో పెట్టిన నిస్వార్థ నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. 11 సార్లు ఆంగ్లేయులచే కారాగార శిక్ష అనుభవించారని, ఆంగ్లేయులను దెబ్బతీయడానికి 1939 సంవత్సరములో జరిగిన రెండవ ప్రపంచ యుద్ధంను సువర్ణ సువర్ణావకాశంగా ఉపయోగించుకుని జర్మనీ,జపాన్, రష్యా దేశాలలో పర్యటించి ఆయుధ సామాగ్రి, యుద్ధ ఖైదీలను, ఆర్థిక సహకారం పొంది సింగపూర్ లో ఆజాద్ హింద్ పౌజ్ అనే జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసి ఆంగ్లేయులపై సాయుధ పోరాటం చేసిన గొప్ప స్వాంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాస్ చంద్రబోస్ అని పేర్కొన్నారు. ఆయన మరణం ఇప్పటికీ ఒక మిస్టరీగా మిగిలిపోయింది అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి సీనియర్ నాయకులు మాగులూరు రామయ్య, సినీ నటులు, చైతన్య కళా స్రవంతి అధ్యక్షులు నాగశ్రీ (శ్రీకంఠం నాగరాజారావు), బిజెపి మండల నాయకులు దోర్నాల రమణారెడ్డి, బిజెపి పొదిలి పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు తానికొండ నాగేశ్వరరావు, బి వెంకటేష్ నాయక్, నాగేశ్వరరావు, బూత్ కమిటీ సభ్యులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








# బాల సదన్, శిశు గృహాలు సందర్శించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తిన పద్మావతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తిన పద్మావతి ప్రకాశం జిల్లాలో ఒంగోలు నందు బాల సదన్, శిశు గృహలను సందర్శించి శిశువులు, బాలికలకు సంబంధించిన అన్ని విషయాలను కూడా పరిశీలించి సూపరింటిండెంట్ , బాలసదనంలో పలు అంశాలను పరిశీలించి, వాటిలోని లోపాలను గుర్తించి, వారికి తగు సూచనలు ఇచ్చారు. దీనిలో భాగంగా వేరే జిల్లాకు సంబంధించిన బాలికలను గుర్తించడం జరిగింది. వారిని వారి సొంత జిల్లాకు పంపడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సూపరిండెంట్ని ఆదేశించారు. ఆధార్ లేని పిల్లల కోసం పి ఓ ఐసి వారిని తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పిల్లలకు తగిన సందర్భాల్లో విరివిగా కౌన్సిలింగ్ చేయాలని డిసిపియు కౌన్సిలర్ ను ఆదేశించారు. బాల, బాలికలు ప్రతి ఒక్కరు కూడా చదువుకొని వారి జీవితాలు అభివృద్ధి పథం లో నడవడానికి తగిన చర్యలు తీసుకోవాలని బాలల సంరక్షణ అధికారులకు సూచనలు జారీ చేశారు. చదువు పట్ల ఆసక్తి కలిగిన బాలికలను గుర్తించి వారిని కేజీబీవీకి పంపడానికి తగిన ఆదేశాలను జారీ చేశారు. జిల్లా విద్యాధికారి, ప్రకాశం జిల్లా వారికి తగు సూచనలు, ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలలో భాగంగా కమిషన్ సభ్యురాలు , ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల, ఒంగోలును సందర్శించి వారి యొక్క స్థితిగతులను పరిశీలించి వారికి తగిన ఆహారం, విద్య అందుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించి ప్రిన్సిపల్ వారికి తగిన సూచనలు జారీ చేశారు. బధిర బాలబాలికలతో మాట్లాడి వారికి సంబంధించిన హెల్త్ కార్డులు, ప్రత్యేక హెల్ప్ లైన్ ఉండేలాగా చూడాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని తెలియజేశారు. నేషనల్ బాలికల దినోత్సవం సందర్భాన్ని పురస్కరిం చుకొని ముందు రోజు డి ఆర్ ఆర్ ఎం ఎం పాఠశాల నందు, బధిర పాఠశాల నందు గల బాలికలతో వివిధ అంశాలను ప్రస్తావిస్తూ వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడమైనది. బాలికలను ఉత్సాహపరుస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ను పెద్దలను గౌరవిస్తూ వారి సలహాలు పాటించాలని తెలియజేస్తూ, బాలికలకు తమ ఆశీస్సులు అందజేశారు. ఈ 30, 31 తేదీల్లో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో డిపార్ట్మెంటల్ రివ్యూ మీటింగ్ జరపడానికి తగిన ఆదేశాలను జారీ చేశారు. దీనిలో బాలసదనం సూపర్నెంట్ జీవిత, బాలల సంరక్షణ అధికారి దినేష్ కుమార్, డిఆర్ఆర్ఎం ఇంచార్జ్ రాజ్యలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు రమణ, సహ ఉపాధ్యాయులు, లీగల్ కం ప్రొబేషన్ ఆఫీసర్ రత్న ప్రసాద్, సోషల్ వర్కర్ వీరాంజనేయులు పాల్గొన్నారు.





## లెప్రసీ కేసుల నిర్ధారణ కార్యక్రమం పై అవగాహన కల్పించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఈ నెల 23వ తేదీన ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్స్ ప్రోగ్రాంను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ సిబ్బంది అందరు సమయపాలన పాటిం చాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్స్ ప్రోగ్రాంకు అవసరమైన అన్ని మందులు విడిగా తీసుకు రావాలని, అదేవిధముగా ప్రజలకు అవసరమైన అందుబాటులో ఉన్న అన్ని పరీక్షలను చేయవలెనని ఆదేశించారు. ప్రస్తుతము జరుగుతున్న లెప్రసీ కేసుల నిర్ధారణ కార్యక్రమము పై ,కాన్సర్ స్క్రీనింగ్ పరిక్షలపై ప్రజలకు అవగాహన కలిపించి 18




సంవత్సరములు పైబడిన వారందరూ, స్పర్స లేని మచ్చలు ఉన్న వారందరూ తప్పకుండ పరీక్షలు చేసుకోవలసినదగా తెలిపినారు. అదేవిదముగా తాగునీటి వనరులను ప్రతి పక్షమునకు ఒకసారి విదిగా క్లొరినేషన్ చేసి ఆ నీటిని తాగాలని ప్రజలకు తెలపవలేనని ఆదేశించారు.. గ్రామములో ఉన్న అన్ని గృహములను సందర్శించి సంక్రమణ,అసంక్రమణ వ్యాదులను గుర్తించి హెల్త్ ప్రొఫైల్ తాయారు చేయవలసినదిగా ఆదేశించారు. అన్ని వివరములను ఏఎన్ఎం యాప్ నందు అప్లోడ్ చేయవలసినదిగా ఆదేశించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సహాయ, సహకారాలతో స్వర్నాంధ్రప్రదేశ్ లక్ష్యంతో అందరు కలసికట్టుగా పనిచేయాలని తెలిపారు.

## సుకన్య సమృద్ధి యోజన పధకం పై అవగాహన బాలికల బంగారు భవితకు బాట

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 23)

సుకన్య సమృద్ధి యోజన ఖాతా బాలికల బంగారు భవితకు బాట అని కనిగిరి సబ్ పోస్ట్ మాస్టర్ డివి రమణమూర్తి అన్నారు. గురువారము బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా కనిగిరి పోస్ట్ ఆఫీస్ నందు పోస్టల్ శాఖ, కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ కనిగిరి మండల బంగారు బాల్యం కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 24వ తేదీన జాతీయ బాలిక దినోత్సవం , కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బేటి బచావో బేటి పడావో పథకం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సుకన్య ఖాతా బాలికలకు బంగారు భవిత అనే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ పి ఎం రమణమూర్తి, ఎస్ బి కౌంటర్ పోస్టల్ అసిస్టెంట్ బి లక్ష్మి మాట్లాడుతూ పోస్టల్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సుకన్య సమృద్ధి యోజన అకౌంటు తెరిచేందుకు జనవరి 24 తేదిన ప్రతి పోస్ట్ ఆఫీస్ లో ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. పదేళ్లలోపు వయసు గల బాలికలకు సుకన్య సమృద్ధి ఖాతాను కేవలం 250 రూపాయలతో ప్రారంభించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా పారలీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్ మాట్లాడుతూ ప్రతి బాలిక పేరుతో సుకన్య సమృద్ధి ఖాతా ప్రారంభించి బాలికల ఉజ్వలమైన భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవలసిందిగా తల్లిదండ్రులను కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం బాలికల ఉన్నత చదువుకు,వివాహ ఖర్చులకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ రాజేష్ చౌహాన్, పోస్టల్ ఏజెంట్లు,ఖాతాదారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 23)


శీతాకాలంలో సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం కనిగిరి పట్టణంలోని ఉప్పు రోడ్లో సమస్య పరిష్కారం బాగంగాలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి సూచించారు. దోమల వల్ల డెంగ్యూ ,మలేరియా వంటి విష జ్వరాలు వస్తాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిగా కృష్ణారావు, మున్సిపాలిటీ అధికారులు స్థానికులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్, అక్కినేని తెలుగు చిత్రసీమకు రెండు కళ్లులాంటివారు

### ప్రముఖ సినీ సంగీత నేపథ్య గాయకులు, సంగీతదర్శకులు వందేమాతరం శ్రీనివాస్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)



ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు తెలుగు చిత్రసీమకు రెండు కళ్లు లాంటివారని ప్రముఖ సినీ సంగీత నేపథ్య గాయకులు, సంగీతదర్శకులు వందేమాతరం శ్రీనివాస్ అన్నారు. తనకు ఇంత పేరు ప్రతిష్టలు రావటానికి కారణమైన తన తండ్రి సమానులు, గురువు అయిన ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, అన్న నల్లూరి వెంకటేశ్వర్లు చలువేనని వినయంగా చెప్పుకున్నారు. ఒంగోలు తనకు కళాకారుడిగా జన్మనిచ్చిందని, ఎక్కడో మారుమూల ఉన్న తనను చేరదీసి ఈ స్థాయికి తీసుకొచ్చిన అన్న నెల్లూరు వెంకటేశ్వర్లు రుణం తీర్చుకోలేనిదని అన్నారు. తాను ఏ స్థాయిలో ఉన్నా ఒంగోలును మర్చిపోలేనని అన్నారు. నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు అవార్డ్ 2025 ఒంగోలులో తీసుకోవటం ఆనందాన్ని కలిగించిందన్నారు. అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో సీవీఎన్ రీడింగ్ రూమ్లో నిర్వహించిన అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి సభలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యకుడు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వందేమాతరం శ్రీనివాస్ చిన్నతనం నుంచే మంచి "గాయకుడని, అతను ఎంతో కష్టపడి తనకంటూ చిత్రసీమలో ఒక స్థానాన్ని పొందటం తనకే కాకుండా జిల్లాకు కూడా గర్వకారణమని అన్నారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వందేమాతరం శ్రీనివాస్ పాడిన పాటలు ఉత్తేజాన్నిస్తాయని అన్నారు. ఒంగోలులో సంగీత నృత్య అకాడమీ ఏర్పాటుకు కృషిచేస్తూన్నామని అన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్రావు మాట్లాడుతూ ఒంగోలు కళలకు, కళాకారులకు పుట్టినిల్లని అటువంటి ఒంగోలు గడ్డమీద చదివి నేడు తెలుగుచిత్ర సీమలో ప్రముఖ స్థానాన్ని పొందిన వ్యక్తి వందేమాతరం శ్రీనివాస్ అని అన్నారు. గతంలో కళాకారులకోసం ఎన్. టి.ఆర్. కళాక్షేత్రం నిర్మిచామని అన్నారు. ఎక్కువమంది ప్రేక్షకులు పాల్గొనే విధంగా పెద్ద ఆడిటోరియం నిర్మిస్తామని అన్నారు. ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కళ్లగుంట కృష్ణయ్య, పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ వందేమాతరం శ్రీనివాస్ ను అభినందించారు. అనంతరం జరిగిన సంగీత విభావరిలో వందేమాతరం పెళ్ళిప్పుడవుతుంది బాబు పిల్లయాడదొరుకుతుంది బాబు, కదలిరండి తెలుగుదేశ కార్యకర్తలారా, ఓ సేరావులమ్మ, ఎర్ర జెండ ఎర్ర జెండ ఎన్నియ్యలో పాటలు పాడి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. గాయనీగాయకులు కల్లగుంట కృష్ణయ్య, బాలరాజు, విజయ్ పూర్ణిమ పాడిన అక్కినేని చిత్రాలలోని పాటలు అలరించాయి.



## సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 23)

పొదిలి మండల పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలకు పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందితో సదస్సు నిర్వహించారు. ఈ యొక్క సమాచారం హక్కు చట్టం పై కమిషనర్ సమాచార హక్కు చట్టం మంగళగిరి వారు ఆదేశించి ఉన్నారు. గురువారం ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ పి విద్యాసాగర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి శోభన్ బాబు, ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు, మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పాల్గొన్నారు.

## పలు కార్యక్రమంలో పాల్గొన్న






## కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 23)

స్థానిక పామూరు పట్టణంలోని హైవేలో ఆన్ టీ వద్ద మొదట షణ్ముఖ వెలుగు దినపత్రిక క్యాలెండరును ఆవిష్కరించి షణ్ముఖ వెలుగు దినపత్రిక దినదిన అభివృద్ధి చెందాలని ప్రజల పక్షం నిలవాలని ప్రజల సమస్యలను అధికారికి తెలియజేయగలిగేది పత్రికలని ఆయన అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పశు పోషకులు, రైతులు సద్వినియో గపరచుకో వాలని కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు తెలిపారు. పశు ఆరోగ్య శిబిరం కార్యక్రమంలో భాగంగా కట్ట కిందపల్లి గ్రామంలో పశువైద్యులు సాయి ఆధ్వర్యంలో పశువులకు చికిత్సలు నిర్వహించి, మందులను ఏఎంసీ చైర్మన్ యారవ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖాజా, రసూల్, పశు వైద్యులు సాయి, వెంకట్రెడ్డి, గ్రామస్తులు, పశుపోషకులు పాల్గొన్నారు.

## ఒంగోలు - దొనకొండ నూతన రైల్వే లైన్ ప్రాజెక్టు రిపోర్టు తయారు

### ఎంపీ మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)



ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి గతంలో మొదటగా ఒంగోలు - దొనకొండ నూతన రైల్వే లైన్ తదుపరి నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ పొదిలి మీదుగా నిర్మించిన దృష్ట్యా ఒంగోలు - పొదిలి నూతన రైల్వే లైన్ నిర్మించాలలని రైల్వే మంత్రిని కోరారు. అందుకు రైల్వే మంత్రి, అశ్విని వైశ్నవ్ సానుకూలంగా స్పందించి ఒంగోలు - దొనకొండ నూతన రైల్వే లైను పొదిలి మీదుగా ఏర్పాటు చేయుటకు డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారుచేస్తున్నట్లు ఈ రోజు లిఖితపూర్వకంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి తెలిపారు.

## అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం

### క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)



అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ను గురువారం ఒంగోలు టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్రావు ఆవిష్కరించారు. గత సంవత్సరం మొత్తంలో జరిగిన అనేక కార్యక్రమాలు ఈ క్యాలెండర్లో పొందుపరచడం జరిగిందని కళాకారులు తెలిపారు. అంతే కాకుండా అఖిల ప్రజాకళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ద్వారపురెడ్డి ధనుంజయరావు, గంట మంగాదేవి, మువ్వల వెంకటరమణ, బొంగు భాస్కర్, రౌతు వాసుదేవ్, సంఘం యొక్క విధివిధానాలు పొందుపరచడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బోను దుర్గ, అంగలకుర్తి ప్రసాదు, దేనుకొండ సుబ్బారావు, సింగర్ శ్రీదేవి, బేబీ, తమ్మిశెట్టి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ప్రజల మన్ననలను పొందిన నాయకుడు నారా లోకేష్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 23)

తాత అడుగుజాడల్లో నడుస్తూ తండ్రి రాజకీయ స్ఫూర్తితో ప్రజల మన్ననలను పొందిన ఏకైక నాయకుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని మాజీ టెక్నాలజీ చైర్మన్ అని డాక్టర్ మన్నే రవీంద్ర అన్నారు. గురువారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా అట్టహాసంగా పట్టణంలో ఆయన వేడుకలు నిర్వహించారు. వైద్యశాలలో జన్మదిన వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయం అనేది లోకేష్ బాబుకి సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార చేపట్టి నాటి నుండి నూతన వరవడికి శ్రీకరం చుట్టిన ఘనత లోకేష్ గా దక్కుతుందన్నారు. అనేక సంస్కరణలు విద్యా వ్యవస్థలు చేపట్టడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి విదేశాలకు పయనమై రాష్ట్రంలో నూతన కంపెనీల ఏర్పాటుకు శ్రీకరం చుట్టిన ఘనత ఆయనకు మాత్రమే దక్కుతుందన్నారు. ఆయన హయంలో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన ఆకాంక్షించారు. ఒకవైపు జాతీయ నాయకుడిగా పేరుగాంచిన చంద్రబాబు మరోవైపు లోకేష్ ఇంకో పక్కన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉందని రాష్ట్ర ప్రజల అభివృద్ధి సాధ్యమేనేని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం వైద్యశాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రోగులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో చేకూరి ఆంజనేయులు, షేక్ జిలాని, వడ్లమూడి లింగయ్య, ఊట్ల సీతారామయ్య, వెంకటరెడ్డి తదితరులతో పాటు భారీ ఎత్తున తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

# రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### 42 కేజీల కేక్‌ను కట్ చేసిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 23)

నేటి ఉదయం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నారా లోకేష్ ఆరోగ్య రక్ష కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో 42కేజీల కేక్‌ను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కట్ చేసి నారా లోకేష్ కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యువగళం పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి యువతలో ఉత్తేజం కలిగించి ప్రజల ఆశీస్సులు పొందిన యువనాయకుడు నారా లోకేష్ అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. జన్మదినం నాడు కూడా కుటుంబానికి దూరంగా రాష్ట్ర ప్రజలే కుటుంబంగా వారి భవిష్యత్తే ధ్యేయంగా దావోస్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో మరియు ఐ.టి కంపెనీలతో చర్చలు జరుపుతూ రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్న నారా లోకేష్ అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మరొకసారి మా యువనాయకులు మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం జిల్లా కార్యాలయంలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)

రాష్ట్రంలో ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసి ఇబ్బందుల్లో ఉన్న అన్నివర్గాల ప్రజల కష్టాలు తెలుసుకున్నారని, తెలుసుకున్న కష్టాలను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కష్టాలన్నీ ఒక్కొక్కటి తొలగించేలా చర్యలు తీసుకుంటున్న యువనాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని గుంటూరు రోడ్డులోని తెలుగుదేం పార్టీ కార్యాలయంలో మేయర్ గంగాడ సుజాత, మాగుంట కార్యాలయ ప్రతినిధి బెజవాడ సురేష్ రెడ్డి , నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావుతో కలిసి లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు కట్ చేసి టీడీపీ శ్రేణులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా జనార్దన్ రావు మాట్లాడుతూ యువనాయకులు, రాష్ట్ర మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు ఒంగోలులో నిర్వహించినట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్న మంత్రి లోకేశ్ టీడీపీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తండ్రి, తాత బాటలో నడుస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. వారి తండ్రిలాగ రాష్ట్రంలో మంచి పరిపాలన సాగించేలా నారా లోకేష్ ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీవీ శ్రీరామమూర్తి, వై.వి.సుబ్బారావు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, టిఎన్టియూస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు ముత్తన శ్రీనివాసరావు, యక్కల తులసిరావు, కార్పొరేటర్లు, మహిళా నాయకురాలు ఆర్ల వెంకటరత్నం, తమ్మిశెట్టి రమాదేవి, బోను దుర్గ, కే కుసుమకుమారి, ఉప్పలపాటి నాగేంద్రం, మేరీ రత్నకుమారి, అజీమునిషా, టిడిపి నాయకులు మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో 20 మంది రక్తదానం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 23)

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని బొగ్గవరపు వారి కళ్యాణ మండపం నందు గురువారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో సోదరుడు వరికుంట్ల నిరంజన్ తో పాటు సుమారు 20 మంది రక్తదానం చేశారు. వీరందరికీ పార్టీ తరుపున ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వయంగా అందజేసి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. రక్తదానం చేసిన వారిలో ముల్లా బాజీ, షేక్ రియాజ్, ముల్లా మునీర్, బూదాల స్మార్టీ, షేక్ నాగూర్, షేక్ ఆరీఫ్, షేక్ మస్తాన్ భాష, షేక్ జహీర్, షేక్ బాబు, షేక్ మదార్‌వలి, షేక్ ఇలియాజ్, షేక్ భాష, ఎస్‌డి కరీం, షేక్ జిందు, షేక్ సలీమ్, షేక్ ఖాజా, వరికుంట్ల ఏసు, వెంకటరావు తదితరులు ఉన్నారు.





# కాలేషా ఆధ్వర్యంలో 12 మంది రక్తదానం







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 23)

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని బొగ్గవరపు వారి కళ్యాణ మండపం నందు గురువారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో పొదిలి పట్టణానికి చెందిన యువ నాయకులు షేక్ కాలేషా తన స్నేహితులు, పార్టీ విధేయులు 12 మంది చేత రక్తదానం చేయించారు. వీరందరికీ పార్టీ తరుపున ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వయంగా అందజేసి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో ఎమ్మెల్యే కాసేపు ముచ్చటించి పలు సూచనలు, సలహాలు అందించారు. కాలేషాతో పాటు పఠాన్ ఖాదర్, షేక్ మన్సూర్ పఠాన్ జిందు, సిహెచ్ మల్లిఖార్జున, విష్ణు, వెంకట్, మోహన్, దుర్గా ప్రసాద్, సమీర్, రఫి, చింటు, లక్ష్మణ్, తిరుమలేశులు పాల్గొని రక్తదానం చేశారు.

# దినదిన అభివృద్ధి చెందాలి ప్రజల మన్ననలు పొందాలి

### షణ్ముఖ వెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బోయళ్ల నారాయణరెడ్డి, వరికూటి చిరంజీవి

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 23)

షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రజల పక్షం నిలవాలని దినదిన అభివృద్ధి చెందాలని పార్టీలకు అతీతంగా నిశపక్షపాతం వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను అధికారులకు తెలియజేస్తూ ముందుకు పోవాలని షణ్ముఖ వెలుగు దినపత్రికను బోయళ్ల నారాయణరెడ్డి వరికుటి చిరంజీవి బైరెడ్డి జయరామి రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరికూటి హనుమంతరావు, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఓగూరి ఏడుకొండలు, విష్ణు, మస్తాన్, టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.




# రెడ్ క్రాస్ విషయంలో న్యాయం గెలిచింది

### ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో పాటు ఐదుగురు మేనేజ్మెంట్ కమిటీ సభ్యులకు హైకోర్టులో దక్కిన విజయం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 23)

ఈ నెల 21వ తేదీ జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీలోని ఐదుగురిని రాజకీయ (వైస్సార్సీపీతో) సంబంధాలు ఉన్నాయన్న కారణంతో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మలిరెడ్డి కోటారెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి, దామిశెట్టి సుదీర్ నాయుడు, గ్రంధం ప్రసన్నఆంజనేయులు మేనేజ్మెంట్ కమిటీ సభ్యులుగా తొలగించడమే గాక వారి ప్రాథమిక సభ్యత్వాన్ని కూడా రద్దు చేయడం జరిగింది. ఈ విషయం పై కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్‌ను గురువారం హైకోర్టును ఆశ్రయించగా, కేసు తీవ్రత దృష్ట్యా హైకోర్టు లంచ్ మోషన్ పిటిషన్‌లో విచారణకు స్వీకరించింది. ప్రాథమిక సభ్యత్వం రద్దు ఎత్తివేయడం, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులుగా ఐదు మందిని కొనసాగించాలని కోరడం, నాడు హడావుడిగా నిర్వహించిన నూతన రెడ్ క్రాస్ చైర్మన్ ఎన్నికను నిలుపుదలకు చేయాలని కోరుతూ హైకోర్టుకు వెళ్లడం జరిగింది. అయితే మొదటి అంశంలో భాగంగా ప్రాథమిక సభ్యత్వాన్ని కొనసాగిస్తూ మేనేజ్మెంట్ కమిటీలో సభ్యులుగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు పై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. 14 రోజుల తర్వాత ఫర్దర్ హియరింగ్ కు అవకాశం కల్పించింది. హైకోర్టు ఇచ్చిన ఆర్డర్స్ ఫలితంగా ఆ ఐదుగురు సభ్యుల ప్రాథమిక సభ్యత్వంతో పాటు వారు మేనేజ్మెంట్ కమిటీలో సభ్యులుగా కొనసాగుతారు. ఇక రెండో అంశంలో భాగంగా హడావిడిగా గురువారం చేపట్టిన చైర్మన్ ఎన్నిక వాయిదా వేయమని కోరగా అందుకు సంబంధించి 14 రోజుల తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని, అలానే నూతన చైర్మన్ ఎన్నిక హైకోర్ట్ ఉత్తర్వులకు లోబడి ఫలితాలు ఉంటాయని తెలిపారు.

# నిరుపేదలకు నిత్యావసరాలు అందజేత



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 23)

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పలువురు నిరుపేదలకు నిత్యావసర వస్తువులు అందించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా,బడావలి, మీరావలి,రఫీ, ఆదినారాయణ, మాధ్యూస్,దావీదు, అబ్దుల్లా, సుధాకర్ రెడ్డి,బుల్లయ్య,ముస్తఫా, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి ప్రశంసనీయుడు

**కందుకూరు నియోజకవర్గాన్ని త్వరలో ప్రకాశం జిల్లాలో కలుపుతాం**

**సూపర్ సిక్స్ పథకాలు కచ్చితంగా అమలు చేస్తాం**

**ప్రజల పక్షాన నడిచి, నిలిచి ప్రజా ఆకాంక్షను గెలిపించిన యువ నాయకుడు నారా లోకేష్**

**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

**యువతకు స్ఫూర్తి, కార్యకర్తల సంక్షేమ నిధి సారధి నారా లోకేష్**

**టిడిపి భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్**

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**నియోజకవర్గంలో బిపిసిఎల్ కంపెనీ ఏర్పాటుకు కృషిచేసిన కూటమి నాయకులకు పాలాభిషేకం**

**ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు**

**థాంక్యూ ఎమ్మెల్యే అంటున్న కుట్టు మిషన్ లబ్ధిదారులు**







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 23)

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ముందుగా పార్టీ నాయకులతో కలిసి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకును మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి , ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కట్ చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముందుగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుతున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని అభినందించారు. ప్రజల పక్షాన నడిచి, నిలిచి ప్రజా ఆకాంక్షను గెలిపించిన యువ నాయకుడు, యువగళం పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి వైసిపి పార్టీని అంతమొందించి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావడానికి నారా లోకేష్ ఎంతో కృషి చేశారని తెలిపారు. గతంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా రాష్ట్రంలో 27 వేల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు వేశారని, ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు కృషి చేస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తున్న వ్యక్తి నారా లోకేష్ అని తెలిపారు.. త్వరలోనే మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించి గతంలో ఉన్న రెండు లక్షల బీమాను ఐదు లక్షల రూపాయలకు పెంచిన ఘనత నారా లోకేష్‌కి దక్కుతుందని చెప్పారు. ప్రజా దర్బార్ పేరుతో సామాన్యుల సవాళ్లను పరిష్కరించడంలో తన నిబద్ధతతో ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలకు , ప్రభుత్వ పాలనకు మధ్య వారధిగా నిలబెట్టారని, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు పరిష్కారాలను అందిస్తూ మరియు కష్టాల్లో ఉన్న ప్రజలకు భరోసాను అందించారని తెలిపారు. పాలనలో భాగస్వామ్యం వహిస్తున్న మూడు పార్టీల మధ్య సమన్వయంతో లోకేష్ పని చేస్తున్నారని తెలిపారు. కందుకూరు నియోజకవర్గం త్వరలో తిరిగి ప్రకాశం జిల్లాలో కలుస్తుందని తెలిపారు.. వెలుగొండ నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీటిని తీసుకువచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువ నాయకులు నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలియజేశారు.. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకి ఉంటాయని మంత్రి తెలిపారు. నారా లోకేష్ జన్మదిన సందర్భంగా తన సొంత నిధులతో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేయటం గొప్ప విషయమని ఇటువంటి కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అని మంత్రి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉండటానికి ముఖ్య కారణం నారా లోకేష్ అని చెప్పారు.. మహిళలతో కలిసి లోకేష్ బాబు జన్మదిన జరుపుకోవడం తనకు చాలా ఆనందంగా ఉందని మంగళగిరిలో లోకేష్ బాబు చేపట్టిన శ్రీ శక్తి కార్యక్రమం స్ఫూర్తితో తాను కందుకూరు నియోజకవర్గంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం, పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. యువగళం పాదయాత్రతో గత వైసీపీ ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను ప్రజలకు తెలియజేస్తూ, గత ప్రభుత్వంలో నష్టపోయిన కుటుంబాలకు అండగా ఉంటూ, కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో లోకేష్ బాబు గారు చేసిన కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర యువతకు స్ఫూర్తిదాయకంగా కార్యకర్తల సంక్షేమ నిధి సారధిగా, విద్యాశాఖ మంత్రిగా విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడు నారా లోకేష్ అని ఎమ్మెల్యే కొనియాడారు. గత ఎన్నికల్లో ప్రజలు వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలకు స్వస్తి పలుకుతూ కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , యువ నాయకులు నారా లోకేష్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా గత వైసీపీ ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపి తీవ్ర అన్యాయం చేశారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా కందుకూరు నియోజకవర్గం తిరిగి ప్రకాశం జిల్లాలో కలుస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ హాస్టల్ మరమ్మత్తులకు 70 లక్షల రూపాయల నిధులను విడుదల చేశారని, అదేవిధంగా పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్ నిర్మాణానికి మూడు కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. రామాయపట్నం పోర్టు వద్ద బీపీసీఎల్ ఏర్పాటు చేయుటకు కృషి చేసిన కూటమి నేతలకు పార్టీ నాయకులతో కలిసి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి,శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గతంలో టైలరింగ్ శిక్షణ తీసుకున్న 130 మంది మహిళలకు కుట్టు మిషన్ లను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ కాళ్ళపై తాము నిలబడేందుకు టైలరింగ్ శిక్షణతో పాటు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఇంటూరి నాగేశ్వరావుకి " థాంక్యూ ఎమ్మెల్యే అనే నినాదాలతో తమ యొక్క అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం మరియు రాష్ట్ర పార్లమెంట్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు అన్ని గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమినేతలు , భారీ సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

## ఘనంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 23)

స్థానిక ఎన్టీఆర్ కూడలి వద్ద గురువారం మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబయ్య ఆధ్వర్యంలో యువగళం రథసారధి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి మండల అధ్యక్షుడు సాంబయ్య మాట్లాడుతూ లోకేష్ నిరంతరం రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం పరితపిస్తున్నారు. కార్యకర్తల సంక్షేమ సారధిగా వారి కష్టాల్లో అండగా నిలుస్తున్నారు , మంత్రిగా విద్యా శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తున్నారు. దేశ విదేశాల తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తున్నారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయుకులు కర్ణ కోటిరెడ్డి , నీటి సంఘం అధ్యక్షుడు మండవ ప్రసాద్ , మండవ మురళీమోహన్ ,కుర్ర మాల్యాద్రి, మొరుబోయిన మాల్యాద్రి, మండల తెలుగు యువత తానికొండ మహేంద్ర, ఉన్నం శ్రీను, చల్ల శ్రీను, బోయపాటి రమణారెడ్డి, మన్నెం మల్లికార్జున, గంధం నరసయ్య, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 23)



మాచర్ల పట్టణంలోని విద్యుత్ కార్యాలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా విద్యుత్ తెలుగు నాడు అధ్యక్షుడు షేక్ జానీ బాషా మాట్లాడుతూ తండ్రి మంచితనాన్ని పునికి పుచ్చుకుని, నిత్యం రాష్ట్రాభివృద్ధికై శ్రమిస్తూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా మలచుకుని ప్రజలకు అండగా నిలుస్తున్న యువనాయకుడు, ప్రజా సేవకుడు నారా లోకేష్ అని, ఆయన ఇలాంటి పుట్టినరోజులను మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ కేక్ కట్ చేసి పలువురు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండ్ల శ్రీను, సిరా జాన్ కుమార్, పిన్నంశెట్టి కృష్ణ, తెలుగునాడు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ నేతాజీ హైస్కూల్లో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)

స్థానిక రైలుపేట రెండో లైన్‌లోనే శ్రీ నేతాజీ హైస్కూల్లో నేతాజీ జయంతి వేడుకలను స్కూల్ కరస్పాండెంట్ సిహెచ్ మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీపీయుఎస్ఎంఏ జిల్లా అధ్యక్షుడు కె మాధవరావు, పట్టణ అధ్యక్షులు కె.మురళీకృష్ణ కార్యదర్శి వంశీకృష్ణ ఏపీపీయుఎస్ఎంఏ సభ్యులు లక్ష్మీనారాయణలు విచ్చేశారు. తొలుత అపోస్మా జిల్లా అధ్యక్షుడు మాధవరావు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేరుతో నడుస్తున్న ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువుతోపాటు నేతాజీ లాగే ధైర్య సాహసాలు ప్రదర్శించాలని ఆయన కోరారు. అనంతరం కరస్పాండెంట్ సిహెచ్ మల్లికార్జునరావు మాట్లాడుతూ నేతాజీ పేరు మీద పాఠశాల నడపడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు నేతాజీని పిల్లలందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## సుందరయ్య భవనంను ప్రారంభించిన సిపిఎం పోలేట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 23)




కనిగిరి పట్టణంలో దాతల సహకారంతో పునర్నిర్మాణం జరిగిన సుందరయ్య భవనాన్ని గురువారం సిపిఎం పోలేట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించడంతోపాటు సమావేశ మందిరాన్ని ఆయన ప్రారంభించారు. గ్రంథాలయాన్ని జే వివి నాయకులు వి మాల కొండారెడ్డి ప్రారంభించారు. స్టోర్ రూమును సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు ప్రారంభించారు. సిపిఎం జెండాను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలను నిరంతరం సిపిఎం నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్, కంకణాల ఆంజనేయులు, ఎం రమేష్మా, సిపిఎం పట్టణ కార్యదర్శి పి సి కేశవరావు, నాయకులు పిల్లి తిప్పారెడ్డి, బడుగు వెంకటేశ్వర్లు, ఊసా వెంకటేశ్వర్లు, రాయల్ల మాలకొండయ్య, కంకణాల రమాదేవి, ఊస రాజ్యలక్ష్మి, ఎస్ కే బషీరా, షేక్ బషీర, శాంతి కుమారి, లక్ష్మీ ప్రసన్న, నరేంద్ర, పాండు, జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జనవరి 23)

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గిద్దలూరు మండల టీడీపీ నాయకులు ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్, ఉయ్యాలవాడ ఎంపీయూపీ పాఠశాల నందు కేకు కటింగ్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వీట్లు, చాక్లెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, నీటి సంఘం అధ్యక్షులు నారాయణరెడ్డి, మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్, సచివాలయం సిబ్బంది ,ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 23)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మాజీ శివాలయం ట్రస్టు బోర్డు చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఇతర నాయకులు, పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్‌ను కట్ చేశారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కాటూరి వెంకట నారాయణబాబు, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ ఉప సర్పంచ్ జిలాని భాష, షేక్ యాసిన్, మావిల్లపల్లి వెంకటేశ్వర్లు, వీరిశెట్టి సురేష్, ముని శ్రీనివాసులు, షేక్ అల్లా బకాష్, మహిళా నాయకురాళ్ళు వినుకొండ శ్యామల, షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసా బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






## రక్తదానం చేసిన గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 23)

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని బొగ్గవరపు వారి కళ్యాణ మండపం నందు గురువారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ రక్తదానం చేశారు. ఆయనతో పాటు కొనకనమిట్ల మండలం గొట్లగట్టు గ్రామం నుంచి సుమారు 12 మంది చేత రక్తదానం చేయించారు. వీరందరికీ పార్టీ తరుపున ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వయంగా అందజేసి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.







## కందుకూరులో నారా లోకేష్ జన్మదిన వేడుకలు పాల్గొన్న అలగాయపాలెం టిడిపి నాయకులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 23)

రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం రోజున కందుకూరులోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయస్వామి హాజరయ్యారు. ఈ జన్మదిన వేడుకల్లో కందుకూరు నియోజకవర్గ టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా ఉలవపాడు మండలంలోని అలగాయపాలెం పాత రెడ్డిపాలెం, కొత్త రెడ్డిపాలెం కు చెందిన టిడిపి నాయకులు పెల్లేటి వెంకటరామిరెడ్డి, గుమ్మడి శ్రీనివాసుల రెడ్డి, కోమట్ల శ్రీనివాసులురెడ్డి, కోమట్ల వెంకట్ పాలొన్నారు.

# రక్తదానం చేసిన తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కామసాని

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 23)

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని బొగ్గవరపు వారి కళ్యాణ మండపం నందు గురువారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి రక్తదానం చేశారు. ఆయనతో పాటు కొనకనమిట్ల మండలం నాగరాజకుంట గ్రామం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరై రక్తదానం చేశారు. వీరందరికీ పార్టీ తరుపున ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వయంగా అందజేసి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.






## నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి




(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 23)

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, యువగలం సృష్టికర్త, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పామూరు పట్టణంలోని టిడిపి కార్యాలయము నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టిడిపి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులుగా మల్లాపురం ఉత్తమ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 23)

వైసీపీ మార్కాపురం నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మార్కాపూర్ పట్టణ 11వ బ్లాక్ ఇన్చార్జ్,యువనాయకుడు మల్లాపురం ఉత్తమ్ కుమార్ నియమితులయినట్టు వైసిపి కేంద్ర కార్యాలయం నుండి బుధువారం ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఈ సందర్భంగా మల్లాపురం ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి,వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, పదవి రావడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, జంకే వెంకటరెడ్డి, కుందూరు నాగార్జున రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేస్తానని ఉత్తమ్ కుమార్ తెలిపారు.

## హైదరాబాద్‌లో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 23)

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా బర్త్ డే వేడుకలను జరిపింది తెలంగాణ తెలుగుదేశం పార్టీ. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బక్కని నరసింహులు, ఏపీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, శివాపురం గ్రామ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి ఆనెకాళ్ళ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.